జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 9 | హైదరాబాద్, అక్టోబరు 28 బుధవారం 2020 | 8 పేజీలు | వెల : 5.00

రాష్ట్రానికి భారీ పెట్టుబడులు

హైదరాబాద్,అక్టోబర్ 27, ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల పరంపర కొనసాగుతోంది. హైదరాబాద్ నగరానికి మరో రెండు భారీ పెట్టుబడులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రగతి భవన్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌ను లారస్ ల్యాబ్స్, గ్రాన్యూల్స్ ఇండియా కంపెనీల ప్రతినిధులు కలిశారు. జినోమ్ వ్యాలీలో రూ. 700 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు రెండు కంపెనీలు వెల్లడించాయి. మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ల కోసం గ్రాన్యూల్స్ ఇండియా రూ. 400 కోట్లు, లారస్ ల్యాబ్స్ రూ. 300 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ కంపెనీల పెట్టుబడుల ద్వారా 1750 మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. మిగతా 2లో..

'బెకా' ప్రధానమైనది:రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,అక్టోబర్ 27, ప్రజాపాలన : భారత్-అమెరికా మధ్య కుదిరిన 'బేసిక్ ఎక్స్ఛేంజ్ అండ్ కోఆపరేషన్ అగ్రిమెంట్' (బెకా) అత్యంత ప్రధానమైనదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. 2o2 మినిస్టీరియల్ డయలాగ్ అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ఒప్పందం కుదరడం గొప్ప ముందడుగు అని చెప్పారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో శాంతి, భద్రతలకు కట్టుబడి ఉన్నట్లు పునరుద్ఘాటిస్తున్నామని చెప్పారు. భారత్, అమెరికా సైన్యాల మధ్య పరస్పర సహకారం సజావుగా ముందుగా సాగుతోందన్నారు. డిఫెన్స్ ఎక్విప్‌మెంట్‌ను ఉమ్మడిగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రాజెక్టులను గుర్తించామని చెప్పారు. అంతర్జాతీయ సముద్రాల్లో స్వేచ్ఛాయుత సముద్రయానం, శాసనబద్ధ నిబంధనలను గౌరవించే నియమబద్ధ అంతర్జాతీయ విధానాన్ని సమర్థించాలని భారత్, అమెరికా అంగీకరించినట్లు తెలిపారు. అన్ని దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతలను సమర్థించే అంతర్జాతీయ వ్యవస్థను సమర్థించాలని అంగీకరించినట్లు పేర్కొన్నారు. అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మైక్ పొంపియో మాట్లాడుతూ, ఈ ఏడాది జూన్‌లో గాల్వన్ లోయలో చైనా దాడిలో భారతీయ సైనికులు అమరులైన విషయాన్ని ప్రస్తావించారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా భారత దేశానికి అమెరికా మద్దతిస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేం దుకు భారత్, అమెరికా కలిసికట్టుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం, శాసనబద్ధ పాలన, పారదర్శకతల మిత్రుల జాబితాలో చైనా కమ్యూనిస్టు పార్టీ లేదని అమెరికా నేతలకు, ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో చైనా కమ్యూనిస్టు పార్టీ నుంచి మాత్రమే కాకుండా అన్ని రకాలుగా ఎదురయ్యే ముప్పుకు వ్యతిరేకంగా సహకారాన్ని పటిష్టపరచుకోవడానికి మిగతా 2లో..

తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదు:హరీష్ రావు



సిద్దిపేట,అక్టోబర్ 27, ప్రజాపాలన : భారతీయ జనతా పార్టీ తెలంగాణకు చేసిందేమీ లేదు అని మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులను కష్టాల్లోకి నెడుతుందన్నారు. వ్యవసాయ పంపు సెట్ల వద్ద మీటర్లు తెచ్చిపెట్టి.. రైతులకు ఇబ్బందులు సృష్టిస్తుందని మంత్రి తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలోని తొగుటలో టీఆర్ఎస్ యువ గర్జన ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలవి వాపు మాత్రమే.. నిజమైన బలం టీఆర్ఎస్ పార్టీదే అని హరీష్ రావు తెలిపారు. సాధ్యం కాదనుకున్న తెలంగాణను టీఆర్ఎస్ పార్టీ సాధించింది. రాష్ట్ర ప్రకటనను వెనక్కి తీసుకుంటే ఎమ్మెల్యేలందరూ రాజీనామా చేశారు. రాజీనామా చేయకుండా కిషన్ రెడ్డి పారిపోయారు. తెలంగాణ తెచ్చింది తాము అని ఈరోజు బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు. 70 ఏళ్లలో కాంగ్రెస్, టీడీపీలు చేయని పనులను టీఆర్ఎస్ పార్టీ చేసి చూపించిందని తెలిపారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని చెప్పారు. మనకు రావాల్సిన నిధులు, నీళ్లను తెచ్చుకున్నామని పేర్కొన్నారు. మిగతా 2లో..

బస్సు.. బుస్సేనా...?

హైదరాబాద్,అక్టోబర్ 27, ప్రజాపాలన : తెలుగు రాష్ట్రాల మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసుల పునరుద్ధరణపై వివాదం తెగడంలేదు. రెండు రాష్ట్రాల ఆర్టీసీ అధికారులు పంత వీడకపోవడంతో ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారు. కరోనా లాక్ డౌన్ కారణంగా రెండు రాష్ట్రాల మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలిచిపోయాయి. సడలింపుల్లో భాగంగా అంతర్రాష్ట్ర రవాణాపై ఆంక్షలు ఎత్తివేసినా రెండు రాష్ట్రాల మధ్య బస్సులు నడవడంలేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆర్టీసీ బస్సులు తిరిగే కిలోమీటర్ల మధ్య తెలంగాణ లేవనెత్తిన అభ్యంతరంతో ఈ ప్రతిష్టంభన నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ బస్సులు రోజుకు తెలంగాణలో 2 లక్షల 60 వేల కిలోమీటర్ల మేర తిరుగుతాయి. తెలంగాణకు చెందిన ఆర్టీసీ బస్సులు ఏపీలో లక్షా 66 వేల కిలో మీటర్ల మేర తిరుగుతూ రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. అయితే ఏపీ బస్సులు తెలంగాణలో లక్ష కిలోమీటర్లు అదనంగా తిరుగుతున్నాయని, దీన్ని తగ్గించుకుని అంతర్రాష్ట్ర పర్మిట్లు తీసుకోవాలని తెలంగాణ ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదించారు. దీనిపై స్పందించిన ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులు తాము 50 వేల కిలో మీటర్లు తగ్గించుకుంటామని తెలంగాణ 50 వేల కిలోమీటర్లు పెంచుకుంటే సరిపోతుందని ప్రతిపాదించారు. అయితే ఏపీలో అదనంగా తిప్పేందుకు తమ వద్ద బస్సులు లేవని తెలంగాణ మెలిక పెట్టింది. దీంతో ఆంధ్రప్రదేశ్ అధికారులు లక్ష కిలోమీటర్లు తగ్గించుకుంటామని సూచించారు. ఈ దశలోనే తెలంగాణ ఆర్టీసీ అధికారులు కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. విజయవాడ-హైదరాబాద్ రూట్లలో మాత్రమే బస్సులను తిప్పాలని మిగతా ప్రాంతాల్లో అవసరం లేదని కోరారు.

దుబ్బాకలో పూర్తి మెజార్టీతో గెలుస్తాం:తలసాని

హైదరాబాద్,అక్టోబర్ 27, ప్రజాపాలన : దుబ్బాక ఉప ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో గెలుస్తామన్న విశ్వాసం ఉందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధే పార్టీని గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక, సిద్దిపేట ఎపిసోడ్ అంతా చూశామని, డబ్బులు దొరికిన విషయం స్పష్టమైందన్నారు. బీజేపీ నేతల తీరు దొంగతనం చేసి దొంగ-దొంగ అని అరిచినట్లుందని ఆరోపించారు. వాస్తవాలు తెలుసుకోకుండా బీజేపీ నేతలు సిద్దిపేట వెళ్లారని పేర్కొన్నారు. నిన్నటి హై డ్రామాలో జితేందర్ రావు సహా హరీష్ రావు,పద్మా దేవేందర్ రెడ్డి,సుజాత ఇంట్లో కూడా సోదాలు జరిగాయని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో బీజేపీకి ఉన్న సంఖ్యాబలం ఎంత అంటూ ప్రశ్నించారు. మా క్యాడర్‌కి ఉన్న బలం 60 లక్షలు. తెలంగాణలో బీజేపీకి ఉన్న సంఖ్యాబలం ఎంత? మీలాగే ముట్టడి చేస్తాం అని మా వాళ్లు అంటే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఎంపీ,కేంద్ర మంత్రి కూడా వెళ్లి నానా హైరానా చేశారు అని మండిపడ్డారు. పోలీసుల సెర్చ్‌లో బీజేపీ నేతల ఇళ్లలో డబ్బులు దొరికిన మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. బీజేపీ నేతలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని, హైదరాబాద్ వరదలతో ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడ్డారని, ఇప్పటివరకు కేంద్రం నుంచి ఎలాంటి సహాయం అందలేదని వ్యాఖ్యానించారు.

ఆ 18 మంది ఉగ్రవాదులే.. ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ,అక్టోబర్ 27, ప్రజాపాలన : చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద కేంద్ర హోంశాఖ మరో 18 మందిని ఉగ్రవాదులుగా ప్రకటించింది. హిజ్బుల్ ముజాయుద్దీన్ చీఫ్ సయ్యద్ సలావుద్దీన్‌తో పాటు ఇండియన్ ముజాహిదీన్‌కు చెందిన భత్కల్ సోదరులు కూడా ఈ జాబితాలో ఉన్నారు. 26/11 దాడులకు ముఖ్య కారకుడు సాజిద్ మీర్, యుసుఫ్ ముజమ్మిల్, (లష్కరే కమాండర్) అబ్దుర్ రహ్మాన్ మక్కి, ఇబ్రహీం అథార్, యూసుఫ్ హజర్, ఛోటా షకిల్ ఈ జాబితాలో ఉన్నారు. "జాతీయ భద్రతను బలోపేతం చేయడం, ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపే క్రమంలో మోదీ ప్రభుత్వం ఈ 18 మందిని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (1967, 2019 లో సవరించిన) ప్రకారం ఉగ్రవాదులుగా ప్రకటిస్తోంది." అని కేంద్ర హోంశాఖ మంగళవారం ఉత్తర్వులను జారీ చేసింది.

1. సాజిద్ మీర్ 2. యూసుఫ్ ముజమ్మిల్ 3. అబ్దుల్ రెహ్మాన్ మక్కి 4. షాహిద్ మొహ్మద్ 5. ఫర్హతుల్లా ఘోరీ 6. అబ్దుల్ రౌప్ అస్గర్ 7. ఇబ్రహీం అత్తర్ 8. యూసుఫ్ అజహర్ 9. షాహిద్ లతీఫ్ 10. సయ్యద్ మొహ్మద్ యూసుఫ్ షా 11. గులాంనబీ ఖాన్ 12. జాఫర్ హుస్సేన్ భట్ 13. రియాజ్ ఇస్మాయిల్ షాబాద్రి 14. మహ్మద్ ఇక్బాల్ 15. ఇబ్రహీం మీనన్ 16. మహ్మద్ అనిస్ షేక్ 17. ఛోటా షకీల్



వరద బాధితులకు నగదు పంపిణీ

కుత్బుల్లాపూర్,(ప్రజాపాలన): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని కూన మహలక్ష్మీనగర్, మగ్దూంనగర్, సోమయ్యనగర్, బీరప్పనగర్‌లలో వరద ముంపుకు గురైన బాధితులకు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించిన రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ రశీద్, కృష్ణగౌడ్, యూత్ నాయకులు కొలుకుల జైహింద్, సిపిఐ నాయకులు వరమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

– చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్, వివేకానందనగర్, రోడామేస్త్రీనగర్‌లలో వరద బాధితులకు స్థానిక కార్పొరేటర్ రశీదా మహమ్మద్ రఫీ పాల్గొని ప్రభుత్వం అందించిన రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎంఎన్.రెడ్డినగర్‌లో వరద ముంపుకు గురైన బాధితులకు ప్రభుత్వం అందించిన రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం టీఆర్ఎస్ యూత్ నాయకులు కె.పి.విశాల్‌గౌడ్ పాల్గొని ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళీ మనోహర్, భాస్కర్, అనిల్, రాంబాబు, కాలనీ వాసులు కర్నే శ్యామ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

'బెకా' ప్రధానమైనది:రాజ్‌నాథ్ సింగ్

(మొదటిపేజీ తరువాయి)

అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 2o2 ఇండియా–యూఎస్ మినిస్టీరియల్ డయలాగ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మైక్ పొంపియో, అమెరికా సెక్రటరీ ఆఫ్ డిఫెన్స్ మార్క్ ఎస్పర్ పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో మంగళవారం ఈ చర్చలు జరిగాయి. బేసిక్ ఎక్స్ఛేంజ్ అండ్ కోఆపరేషన్ అగ్రిమెంట్ కుదరడం వల్ల అమెరికా, భారత్ మధ్య అత్యంత కీలక నిఘా సమాచారం అందుబాటులోకి వస్తుంది. మ్యాపులు, నాటికల్ ఛార్టులు, ఏరోనాటికల్ ఛార్టులు, అన్‌క్లాసిఫైడ్ ఛాయాచిత్రాలు తదితర ముఖ్యమైన సమాచారం భారత దేశ రక్షణ వ్యవస్థకు అందుతుంది. రహస్య సమాచారాన్ని పరస్పరం పంచుకోవడానికి వీలు కల్పించే నిబంధన కూడా ఈ ఒప్పందంలో ఉండటం విశేషం.

తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదు:హరీష్ రావు

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ నల్లధనం హామీ ఏమైంది? అని ప్రశ్నించారు. దేశంలోని ప్రతి పౌరుడి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని చెప్పారు. దేశంలో ఎవరి ఖాతాలోనైనా రూ. 15 లక్షలు వేశారా? అని అడిగారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరానికి కోటి ఉద్యోగాలన్నారు. ఆరేళ్లలో ఆరు కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి కదా? మరి ఏమైందని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో అర్వింద్ కుమార్ తాను గెలిస్తే... పసుపు బోర్డు తెస్తా అని బాండ్ పేపర్ మీద రాసిచ్చాడు. వచ్చిందా పసుపు బోర్డు అని అడిగారు. ముత్యం రెడ్డి మంచి నాయకుడని కాంగ్రెస్ మొసలి కన్నీరుకారుస్తోంది. అదే నిజమయితే కాంగ్రెస్ పార్టీ 2018లో టికెట్ ఎందుకు ఇవ్వలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు.

రాష్ట్రానికి భారీ పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

ఈ రెండు కంపెనీలకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి కేటీఆర్.. అన్ని రకాలుగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరానికి చెందిన గ్రాన్యూల్స్ ఇండియా రూ. 400 కోట్ల పెట్టుబడితో 10 బిలియన్ ఫినిష్డ్ డోసులను తయారు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడి ద్వారా సుమారు 16 వందల మందికి ఉపాధి లభిస్తుందని కంపెనీ తెలిపింది. గ్రాన్యూల్స్ ఇండియా ప్రపంచ వ్యాప్తంగా ఎనిమిది ప్రాంతాల్లో తయారీ యూనిట్లను కలిగి ఉంది. మొత్తం 75 దేశాల్లో తమ కార్యకలాపాలను కొనసాగిస్తుంది. ఇప్పటికే ఈ కంపెనీ ప్రపంచంలోనే అతిపెద్ద కమర్షియల్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియట్ యూనిట్ ని హైదరాబాద్ కి దగ్గర్లో ఉన్న గాగిల్లాపూర్ వద్ద కలిగి ఉన్నది. తమ కంపెనీకి సంబంధించిన పెట్టుబడిని అధికారికంగా ప్రకటించేందుకు కంపెనీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణప్రసాద్ ఈ రోజు ప్రగతిభవన్లో మంత్రి కేటీఆర్ కలిశారు.

లారస్ ల్యాబ్స్ కు సంబంధించిన రూ. 300 కోట్ల పెట్టుబడులు రెండు దఫాలుగా ఉంటాయని ఆ సంస్థ సీఈవో సత్యనారాయణ చావ మంత్రి కేటీఆర్‌కు తెలియజేశారు. 5 బిలియన్ డోసుల కెపాసిటీ కలిగిన ఫార్ములేషన్ ఫెసిలిటీ యూనిట్ కోసం ఈ పెట్టుబడి ఉంటుందని తెలిపింది. ఇప్పటికే లారస్ ల్యాబ్ కి జీనోమ్ వ్యాలీ లోని ఐకేపీ నాలెడ్జ్ పార్క్ లో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఉంది. సంస్థకు ఉన్న ఆరు ఇతర మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీస్ ప్రపంచంలోని అనేక దేశాల నుంచి అనుమతులు పొంది ఉన్నాయి.లారస్ ల్యాబ్స్ యాంటీ రిట్రోవైరల్, ఆంకాలజీ, కార్డియోవాస్క్యులర్,యాంటీ డయాబెటిక్స్, యాంటీ ఆస్తమా మరియు గ్యాస్ట్రోఎంట్రాలజీ కి సంబంధించిన ఏపీఐ (%ూ్రా×%)లను తయారు చేస్తుంది.

అన్ని రకాలుగా సహకరిస్తాం : మంత్రి కేటీఆర్

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన లారస్ ల్యాబ్స్ మరియు గ్రాన్యూల్స్ ఇండియా కంపెనీలను మంత్రి కేటీఆర్ స్వాగతించారు. రెండు కంపెనీలకు తెలంగాణ ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి అనేక రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు కొనసాగుతున్నాయని, దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అద్భుతమైన పారిశ్రామిక పాలసీలు కలిగి ఉండటమేనని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ విధానాల వలన ఐటీ, ఫార్మా, టెక్స్ టైల్స్, ఏరోస్పేస్, డిఫెన్స్ తో పాటు ఇతర రంగాల్లో అనేక పెట్టుబడులు వస్తున్నాయని, ఈ రోజు తెలంగాణకు రానున్న ఈ రెండు పెట్టుబడుల ద్వారా తయారీ రంగంలో పెద్ద ఎత్తున స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందన్న ఆశాభావాన్ని మంత్రి కేటీఆర్ వ్యక్తం చేశారు.

రామలక్ష్మీని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాఖపట్నం, అక్టోబర్ 27, ప్రజాపాలన :బండి రామలక్ష్మి ని హత్య చేసిన కుటుంబ సభ్యులు ని కఠినంగా శిక్షించాలని రామలక్ష్మి పిల్లలు లలితసాయి(7 సంవత్సరాలు) మోక్ష(4 సంవత్సరాలు) న్యాయం చేయాలి అని మహిళ యాక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాలుగున్న రీను. అనురాధ(వై.ఎస్.ఆర్.పార్టీ విశాఖపట్నం సిటీ మహిళ సెక్రటరీ%డ%స్పందన వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు(34 వార్డు) బంగారమ్మ(వై.ఎస్.ఆర్.పార్టీ 32 వార్డు మహిళ అధ్యక్షురాలు) ఇందు(మహిళ యాక్షన్ ప్రతినిధి)రామచంద్ర.మెల్లి(స్పందన సొసైటీ సభ్యులు)

'ధరణి' పోర్టల్ ప్రారంభానికి రంగారెడ్డి జిల్లా వేదిక

హైదరాబాద్,అక్టోబర్ 27, ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి పోర్టల్ ప్రారంభానికి ముహుర్తం ఖరారైన విషయం తెలిసిందే. ధరణి పోర్టల్ ప్రారంభానికి రంగారెడ్డి జిల్లా వేదిక కానుంది. ఈ నెల 29న మధ్యాహ్నం 12.30 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టల్ ను ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

తాసిల్దార్లకు శిక్షణ

'ధరణి' నిర్వహణపై తాసిల్దార్లకు ఒకరోజు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో మంగళవారం ఘట్‌కేసర్ సమీపంలోని అనురాగ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణకు తాసిల్దార్లు, నాయబ్ తాసిల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లు హాజరయ్యారు. వీరికి ఉదయం థియరీ క్లాసులు, సాయంత్రం ప్రాక్టికల్ క్లాసులు నిర్వహించనున్నారు.

ధరణి ప్రారంభం తర్వాత రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, ఇతర భూ సంబంధమైన కార్యక్రమాలన్నీ జరుగుతాయి. కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తున్న నేపథ్యంలో సెప్టెంబర్ 8 నుంచి రాష్ట్రంలో భూముల క్రయవిక్రయాలను రాష్ట్రప్రభుత్వం నిలిపివేసింది.

అక్టోబర్ 29 నుంచి అవన్నీ పునర్‌ప్రారంభమవుతాయి. ఇప్పటికే తాసిల్దార్లు రిజిస్ట్రేషన్, మ్యుటేషన్లను ట్రయల్న్‌గ్రా చేపట్టారు. 20 నుంచి 40 వరకు నమూనా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్‌లను చేపట్టారు.

పారదర్శకంగా ధరణి రూపకల్పన : సీఎస్ సోమేశ్ కుమార్

మేడ్చల్ మల్కాజ్‌గిరి : 'ధరణి' పోర్టల్‌పై తాసిల్దార్లకు, నయాబ్ తాసిల్దార్లకు అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 29న ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టల్ ప్రారంభిస్తారని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలోచనల మేరకు ధరణి పోర్టల్‌ను పారదర్శకంగా రూపకల్పన చేశామని స్పష్టం చేశారు. తాసిల్దార్ సెలవులో ఉంటే నయాబ్ తాసిల్దార్ పని చేయాలని ఆదేశించారు. ధరణి పోర్టల్ అందుబాటులోకి వస్తే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వెంటనే జరిగిపోతాయన్నారు. ఎవరి పేరుపై భూమి ఉంటుందో వారి ఆధార్ నంబర్‌ను ధరణి పోర్టల్‌లో నమోదు చేస్తారు. మోసం చేయడానికి ఎలాంటి ఆస్కారం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమి, వక్ఫ్, దేవాలయ భూములను ఆటోలాక్‌లో పెట్టామని సీఎస్ తెలిపారు. ధరణి పోర్టల్ ప్రారంభానికి రంగారెడ్డి జిల్లా వేదిక కానుంది. ఈ నెల 29న మధ్యాహ్నం 12.30 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టల్ ను ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

కొవిడ్ టీకా సరఫరాపై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.నీరజ

మంచిర్యాల జిల్లా ప్రతినిది ,అక్టోబర్ 27, ప్రజాపాలన :జిల్లాలోని ఆర్.ఎం.పి., పి.ఎం.పి. వైద్యులు కొవిడ్ టీకా నరఫరాపై వస్తున్న ఎలాంటి పుకార్లను నమ్మవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాఎఎ నీరజ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా టీకా నరఫరా చేస్తుందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వైద్య, ఆరోగ్యశాఖ తరుపున గుర్తింపు కార్డులను అందించాలని ఆర్.ఎం.పి., పి.ఎం.పి. వైద్యులను, సంబంధిత సంఘ బాధ్యులను అడుగలేదని తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా జిల్లాలోని ఆర్.ఎం.పి., పి.ఎం.పి. వైద్యులను రెండు రకాల గుర్తింపు కార్డులు, మొబైల్ నంబర్లను అందించాలని అడుగుతున్నట్లు తెలియవచ్చిందని, ఈ విషయంలో ఎలాంటి పుకార్లు నమ్మవదని తెలిపారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

వలిగొండ ప్రజాపాలన మండల పరిధిలోని నాగారం నుండి భువనగిరి వరకు భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై లోతైన గుంతలు పడి ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న అధికారులు స్పందించడం లేదని మహిళా సంఘం నాయకురాలు శివరాత్రి లక్ష్మమ్మ అన్నారు. మంగళవారం నాగారం వద్ద రోడ్డును పరిశీలించి ఆమె మాట్లాడుతూ రోడ్డుపైన ప్రయాణం చేయాలంటేనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవలసి వస్తుందని ఆమె అన్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులను చేపట్టాలని ఆమె ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ రోడ్డు పైన రాత్రి ప్రయాణం చేయాలంటేనే వెన్నులో వణుకు పుడుతుందని ఆమె అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేపట్టాలని ఆమె కోరారు.

నవంబర్ 12 న జిల్లా ప్రజా పరిషత్ నర్వ నభ్య సమావేశం

జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్

అక్టోబర్ 27, 2020 : జిల్లా ప్రజా పరిషత్ నర్వ నభ్య సమావేశం నవంబరు12వ తేదీన నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మేడారం స్టేజీ నమీపంలో గల శ్రీ కన్వెన్షన్ హాలు నందు ఉదయం 11 గంఎలకు నిర్వహించడం జరుగుతుందని గౌరవ సభ్యులు, నంబంధిత శాఖల అధికారులు వారి శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

వలిగొండలో మరో ఒకరికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన మండలంలో మరో ఒకరికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు స్థానిక వైద్యాధికారి సుమన్ కళ్యాణ్,డాక్టర్ కిరణ్ కుమార్ లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మండలంలోని వలిగొండ,వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 16 మందికి ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో ఒకరికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు వారిని హోమ్ క్వారెంటైన్ చేసి వారికి కరోనా పట్ల తీసుకోవలిసిన జాగ్రత్తలపై తగు సూచనలు తెలిపారు.

ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం హడక్ కమిటీ చైర్మన్‌గా శ్రీనివాస్‌నాయి

కుత్బుల్లాపూర్,(ప్రజాపాలన): కుత్బుల్లాపూర్ ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం హడక్ కమిటీ చైర్మన్‌గా యు.శ్రీనివాస్‌నాయి ఎన్నికయ్యారు. మంగళవారం ఐడిపిఎల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతో పాటు హడక్ కమిటీ సభ్యులుగా కె.సూర్యచందర్‌రావు నాయి, జి.శ్రీహరిరనాయిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24తో కుత్బుల్లాపూర్ ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ గడువు ముగిసిందని, నవంబర్ 10వ తేదిన ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి నామినేషన్, నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, పోటీ చేసే అభ్యర్థులు తమ పేర్లను హడక్ కమిటీకి అందజేయాలని తెలిపారు. ఈ నెల 30వ తేది రాత్రి 8 గంటల వరకు తమ పేర్లను అందజేయాలని తెలిపారు. 31న విత్‌డ్రాలు, నామినేషన్ సభ్యుల గుర్తులు కేటాయించనున్నట్లు తెలిపారు. నవంబర్ 1 నుంచి 7వ తేది వరకు ప్రచారం చేసుకోవలని, 10వ తేదిన ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల అండ

కుత్బుల్లాపూర్,(ప్రజాపాలన): వరద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. మంగళవారం కొంపల్లి మున్సిపల్ పరిధిలోని ఉమామహేశ్వరకాలనీలో ఆయన మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమిషనర్ ఉదయ్‌కుమార్‌లతో కలిసి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాక్స్‌సాగర్ చెరువు నీటి మట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుందని, కొన్ని రోజులలో కాలనీలో పరిస్థితులు చక్కబడుతాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని వరద బాధితులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివంగత మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి సతీమణి అహల్య పార్థివ దేహానికి నివాళులర్పించిన చేవెళ్ళ ఎం.పి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజాపాలన) : దివంగత మాజీ హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి సతీమణి అహల్య పార్థివ దేహానికి నివాళులర్పించిన చేవెళ్ళ ఎంపి జి.డాక్టర్ రంజిత్ రెడ్డి. ఈ నెల 22న మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి కన్నుమూసిన సంగతి తెలిసిందే. అప్పటి నుండి అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన భార్య అహల్య నిన్న రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలసిన వెంటనే సోమవారం ఉదయం వారి నివాసగృహం మినిస్టర్ క్వార్టర్స్ కు వెళ్లి అంబులెన్స్ నుండి పార్థివ దేహాన్ని తన రెండు చేతులతో మోసి సహాయం అందించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

బిజెపి ఎంపీ బండి సంజయ్ పై దాడికి నిరసన సెగ

కొల్చారం, అక్టోబర్ 27 (ప్రజాపాలన) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు. బండి సంజయ్ పై. దాడిని ఖండిస్తూ మండల బిజెపి ఆధ్వర్యంలో. రోడ్డు పైన కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల బిజెపి నాయకుడు పాతూరి దయాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రానికి ఎంపీ అయిన బండి సంజయ్ పైన భౌతిక దాడులకు పాల్పడడం చేతకాని తనానికి నిదర్శనమని తీవ్రంగా ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దుబ్బాకలో ఓటమి భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజ మెత్తారు. తదనంతరం పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల బీజేపీ , శ్రీనివాస్ రెడ్డి, దుర్గా ప్రసాద్ గౌడ్ అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

దుబ్బాక లో తెరాస ఓటమి భయంతోనే దాడులు

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు

మధిర, అక్టోబర్ 27, ప్రజాపాలన : మధిర బీజేపీ పట్టణ మరియు రూరల్ మండల కమిటీ అధ్యక్షులు. పావట్ల రమేష్. మరియు గుండా శేఖర్ రెడ్డి గార్ల. ఆద్యర్యములో. రాష్ట్ర ప్రబుత్య దిష్టి బొమ్మను దహనము చేయటము జరిగింది.. నిన్న. సిద్దిపేటలో బీజేపీ పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్ గారిపై దౌర్జన్యంముగా అరెస్టు చేసి అయన పట్ల పొలిసు లు వ్యవహరించిన తీరును బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు ఖండిస్తూ నిరసనగా రాష్ట్ర ప్రబుత్య దిష్టి బొమ్మను దహనం చేయటము జరిగింది. దుబ్బాక లో సజావుగా ఎన్నిక జరగాలి.కేంద్ర పారా మిలట్రీ బలగాలుతో ఎన్నికలు నిర్వహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమములో నాయకులు.జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా నాయకులు కుంచం కృష్ణారావు, కోనా నరసింహారావు, బొడ్డు మాదవసాయి, మాదిరాజు సాయిరాం,బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, పగడాల నాగేంద్రబాబు, దేరంగుల గురవయ్య,బత్తినేని నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

తల్లనారాయణ దాస్	-	చేవెళ్ల	-	9849526878
డి. వరప్రసాద్	-	తెల్లాపూర్	-	9553999990
గణేష్	-	బాలాపూర్	-	7993047109
నరోత్తమ్‌రెడ్డి	-	మేడిపల్లి	-	9346970159
వెంకటచారి	-	మందమర్రి	-	9440868581
పి. లక్ష్మీనారాయణ గౌడ్	-	కొల్చారం	-	9912532909
వెంకటస్వామి	-	మంచిర్యాల	-	9515048103
టి. సురేష్‌చారి	-	ఆసిఫాబాద్	-	9000983108
అన్వర్ బాషా	-	కుత్బుల్లాపూర్	-	7993047109
కళ్యాణ్ సి.ఎం.	-	కూకట్‌పల్లి	-	7842672389
ఎం. గైబులు	-	వికారాబాద్	-	9704570475

ప్రభుత్వ తీరును నిరసిస్తూ బిజెపి ఆందోళన

జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

మందమర్రి,బెల్లం పెల్లి ,లక్షేటిపేట లలో రాస్తారోకో, పలువురి అరెస్టు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబరు 27, ప్రజాపాలన : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ , దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుల అరెస్టు, వారి పై పోలీసుల దాడి ని నిరసిస్తూ జిల్లాలో ని బిజెపి నాయకులు, కార్యకర్తలు మంగళ వారం ఆదోళన,నిరసనలు చెపట్టారు. జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో ప్రదాన రహదారి పై ముఖ్య మంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు,ఈ నిరసన లలో బాగంగా పలు మండలాల్లో చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు నాయకుల అరెస్టులకు దారితీసింది. ముఖ్యంగా మందమర్రి , బెల్లంపెల్లి, లక్షేటిపేట లలో రాస్తారోకో నిర్వహించిన బిజెపి నాయకులు ప్రబుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కు ,ముఖ్యమంత్రి కేసీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రహదారి పై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో బిజెపి కార్యకర్తలను, నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ గోనె శ్యాం సుందర్ రావు మాట్లాడుతూ దుబ్బాక ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని భయంతో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును అరెస్టు చేసి ,ఆయన కుటుంబ సభ్యుల ఇండ్లపై పోలీసులు దాడులను చేయించారని విమర్శించారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పై విచక్షణా రహితంగా పోలీసులు ప్రవర్తించారని , ఒక పార్లమెంట్ సభ్యుడు అని చూడకుండా పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యుడి పై వ్యవహరించిన పోలీసుల తీరు ను తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఈ ఘటనపై రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, కేసీఆర్ తగిన మూల్యం చెల్లించకుండా తప్పదని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి మధుసూదన రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు, కెసిఆర్ ప్రైవేట్ సెక్యూరిటీ లాగ వ్యవహరిస్తున్నారని, కెసిఆర్ చెప్పుచేతల్లో పోలీసులు తలొగ్గి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ బీజేపీ నాయకుల పై భౌతిక దాడులకు ఒడిగట్టారని విమర్శించారు. సోమవారం జరిగిన ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం సిద్ధిపేట పోలీసు కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో బిజెపి చేవట్టే. ఉద్యమాలను ఎదుర్కొంవలసి వస్తోందని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా దుబ్బాక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని, కెసిఆర్ పతనం మొదలైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ , జిల్లా ఉపాధ్యక్షులు రజినిష్ జైన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపతి మల్లేష్ , పట్టణ ప్రధాన కార్యదర్శి బోయిని హరికృష్ణ, తుల మధుసూధన్ రావు, పట్టి వెంకట కృష్ణ, జోగుల శ్రీదేవి, మల్యాల శ్రీనివాస్, దాన్య నాయక్, పల్లె రాకేష్, ముదాం మల్లేష్, ముదారి శ్రీకాంత్, బియ్యాల సతీష్ రావు, కర్నె శ్రీధర్, సోమ ప్రదీప్ చంద్ర, అమిరిషెట్టి రాజు, పల్లె రాకేష్, ముచ్చకుర్తి కిషోర్, బల్ల రమేష్, పచ్చ వెంకటేశ్వర్లు, నాగుల రాజన్న, గాజుల ప్రభాకర్, ఎలుకలపల్లి పవన్ మరియు తతిదరులు పాల్గొన్నారు.

నేతకాని కుల ధ్రువీకరణ పత్రంలో నెలొకొన్న సమస్యని పరిష్కరించాలి

తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంగం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబరు 27, ప్రజాపాలన : నేతకాని కుల ధ్రువీకరణ పత్రంలో నెలొకొన్న సమస్యని పరిష్కరించాలని తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంగం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంగం జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి చంద్రశేఖర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతకానీల కుల ధ్రువీకరణ పత్రంలోని సమస్య పట్ల చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతకాని కులానికి సంబందించిన క్యాస్ట్ సర్టిఫికెట్‌లో 'నేతాని'గా కేంద్రప్రభుత్వ జి.ఓ లో ఉండటం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం "నేతకాని" గా సర్టిఫికెట్ అందిచడం జరుగుతుందనిగుర్తు చేశారు. ఎవరైతే కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు, అల్ ఇండియా ఎగ్జామ్స్ రాస్తున్నారో వాళ్ళకి సర్టిఫికెటును ఆమోదించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమస్య పరిష్కరానికి కుల బాందవులు , నేతకాని కులనికి చెందిన అధికారు లు, నాయకులూ కృషిచేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి జాతి నాయకులైనా పెద్దపెల్లి ఎంపీ డా వెంకటేష్ నేత, బెల్లంపల్లి మ్మెల్యే దుర్గం చిన్నయ్యల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు మధ్యలో చదువులు ఆపకుండా ఉన్నత చదువులు చదివేలా మోటివేట్ చేయాలనీ నాయకులకి సూచించారు. విద్యార్థి సంఘాన్ని బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మునిసుల రాజేందర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామెర రామకృష్ణ , దుర్గం వినోద్ నేత , రాజేష్ , ప్రశాంత్. నరేష్ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును ఖండిస్తూ నిరసనలు

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ ప్రజాపాలన : బూర్గంపహాడ్ మండల కేంద్రంలో లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దుబ్బాక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సిద్ధిపేట వెళుతున్న ఆయనను పోలీసులు మధ్యలోనే బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. కారులో కుక్కి ఉక్కిరిబిక్కిరి చేసి భౌతిక దాడులు, రాక్షస అరాచకాలను ఖండిస్తు బూర్గంపహాడ్ కేంద్రంలో బిజెపి నాయకులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి మాట్లాడుతూ దుబ్బాక ఉప ఎన్నిక బరిలో నిలిచిన బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు బంధువుల ఇళ్లపై పోలీసులు దాడి చేయడం, సోదాలు నిర్వహించడం అప్రజాస్వామికమని, ఈ అనైతిక దాడులను తీవ్రంగా ఖండిస్తునా మంని తెలిపారు. దుబ్బాక శాసన సభకు ఎన్నిక జరుగుతుంటే సిద్ధిపే టలో దాడులు, సోదాలు చేయడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని పేర్కొన్నారు. దీన్ని తెలంగాణ ప్రభుత్వపు దుందుడుకు చర్యగా అభివర్ణించారు. దుబ్బాక ఉప ఎన్ని క బరిలో నిలిచిన బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు ప్రజలు మద్దతు తెలుపుతూ ఇంటలిజెన్స్ ద్వారాగా బిజెపి గెలుస్తుందని తెలుసుకున్న టీఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి అభ్యర్థిని మరియు కార్యక ర్తలను చిత్రహింసలకు గురిచేస్తున్నా రని, ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన దుబ్బాకలో గెలిచేది భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాం నాయక్, నియోజకవర్గ కన్వీనర్ గూగులోతు బాలు నాయక్,మాజీ ఎంపిటిసి యన్నం వెంకటేశ్వర్లు, బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వరావు, జిల్లా నాయకులు బిజ్జం శ్రీనివాస రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్, కేసగాని శ్రీనివాస్ గౌడ్, దుప్పటి సురేష్, కైపు వెంకట రామిరెడ్డి, కేసుపాక శ్రీనివాస రావు, మేకల రామారావు, బెల్లం కొండ అనిత పాల్గొన్నారు.

వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా ఉండాలి: తాండూరు ఎస్సై శేఖర్ రెడ్డి

బెల్లంపల్లి(ప్రజా పాలన) : తాండూర్ మండలం జాతీయ రహదారి పక్కన గల పెట్రోల్ పంపు వద్ద మంగళవారం రోజున తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ ముమ్మరంగా వాహన తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి సరైన పత్రాలు లేనివాహనాలకు జరిమానా విధించడంతో పాటు వాహనదారులకు పలు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది.ఈ తనిఖీల్లో తాండూర్ సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

మధిర, అక్టోబర్ 27, ప్రజాపాలన : మధిర పట్టణం లో ముస్లిం కాలనీ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున దెందుకూర్ పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంధి ప్రజలకు అవగాహన కలిపించారు అదే విదంగా క్షయ వ్యాధి కేసులను పర్యవేక్షించి 2025కి టీబీ అంతం మన అందరి పంతం అని సూచించారు. ఈ సందర్భంగా మండల లెప్రసి,ఎయిడ్స్, టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య మాట్లాడుతు ప్రతి ఒక్కరు క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ చికిత్స పర్వేక్షకుడు సందీప్,రెండవ ఏఎన్ఎం విజయలక్ష్మి, షేర్, ఎన్జీవో, వాలంటీర్ ఎండీ సిరాజుద్దీన్, ఆశ కార్యకర్తలు, ముస్లిం యూత్ పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ప్రజా పాలన : సీపీఐ ఆధ్వర్యంలో చాపరాలపల్లి ఎంపీటీసీ కొర్రీ భద్రం రైతు సంఘ నాయకులు వాడే.బాలరాజు నేతృత్వంలో మామిల్లగూడెం గ్రామంలో తెలంగాణ సాంబ వడ్లు ,వరి నాట్లు వేసి వడ్లు లేకుండా వట్టి తాలు పంట దిగుబడి వచ్చిన రైతుల పొలాల్లో సందర్శించడం జరిగింది .ఈ సందర్భంగా రైతులు వారి గోడును వెల్లుబుచ్చుతూ ఆరు గాలం కష్ట పడి అధిక దిగుబడి వస్తుంది.అని మంచి మార్కెట్ ధర వస్తుంది అని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ తో వేసిన తెలంగాణ సాంబ ధాన్యం తాలు కంకులు తో మాకు నష్టం వాటిల్లిందని. పెట్టుబడులు కోసం ఎకరాకు 25వేలు ఖర్చు చేసినట్లుగా వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిరు పేద గిరిజన రైతులు కు జరిగిన నష్టం పై అధికారులు విచారణ జరిపి ,నష్ట పరిహారం ప్రభుత్వం గాని. సీడ్ కంపెనీ నుంచి గాని ఇప్పించి రైతులను ఆదుకోవాలని.. లేక పోతే పెద్ద ఎత్తున రైతాంగ పోరాటం లు చేయాల్సి వస్తుంది అని సీపీఐ ఎంపీటీసీ కొర్రీ భద్రం అధికారులు ను డిమాండ్ చేశారు.

మానవత్వం చాటుకున్న శ్రామిక శక్తి ఎంప్లాయిస్ యూనియన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ ప్రజాపాలన న్యూస్ : ఐటీసీ పేపర్ మిల్లులో గత ఎనిమిది సంవత్సరాలుగా.. కంపెనీలో కాంట్రాక్ట్ వర్క్ మెన్‌గా గాంధీనగర్ గ్రామానికి చెందిన వీరాంజీ నేయులు పని చేస్తున్నాడు.. అతనికి మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ..మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లగా..వైద్యులు మోకాలు చిప్ప.. మార్చాలి అని చెప్పారు..రోజూ కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న వీరాంజీ నేయులు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నాడు.. విషయం తెలుసుకున్న ఐటీసీ శ్రామిక శక్తి ఎంప్లాయిస్ అండ్ బదిలీస్ యూనియన్ ప్రెసిడెంట్ సానికొమ్ము.శంకర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి..కొంత నగదుతో పాటు 25 కేజీల బియ్యం-నిత్యావసర వస్తువులు-డ్రై ఫ్రూట్స్ ఇచ్చి మానవత్వం చాటుకున్నారు. అలాగే దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆదుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు, గోపాల్, గోపిరెడ్డి కృష్ణారెడ్డి, సీతారామిరెడ్డి,-సత్యన్నారాయణ ,రామిరెడ్డి, మురళి, సందీప్ రెడ్డి, వీర శేఖర్, మార్ని ,రామారావు, రాము పాల్గొన్నారు.

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 28, అక్టోబరు 2020

అణచివేతలో అసమ్మతి హక్కు!

మన రాజ్యాంగం హామీ ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కులలో అసమ్మతి హక్కు ఒకటి. ఒక వ్యక్తి చట్టాన్ని ఉల్లంఘించనంతవరకు లేదా కలహాలను ప్రోత్సహించనంతవరకు, ప్రతి ఇతర పౌరుడి నుంచి, అధికారంలో ఉన్నవారి నుంచి భిన్నంగా ఉండటానికి, తాను నమ్ముతున్న వాటిని ప్రచారం చేయడానికి అతనికి హక్కు ఉంది. ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి అసమ్మతి హక్కు అత్యంతావశ్యకం. ఒక దేశం సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలన్నా, ఆర్థిక హక్కులతో పాటు పౌర హక్కులూ వర్ధిల్లాలన్నా అసమ్మతిని అనుమతించాలి. వ్యవస్థ మీద తమ అసమ్మతిని, అసంతృప్తిని వ్యక్తం చేయడానికి ఏ దేశ పౌరులైనా ఆశ్రయించే మార్గాలు నిరసనలు, ప్రదర్శనలు, సామూహిక ర్యాలీలు, వీధి దిగ్బంధనాలు. నిరసనలు తెలపడం, వాటిని సామూహిక ఉద్యమాలుగా మార్చడం ప్రజాస్వామ్యంలో పౌరస్వేచ్ఛకు ప్రతీకలుగా చెప్పవచ్చు. మతం ఆధారిత పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా షాహీన్ బాగ్ వద్ద సుదీర్ఘ నిరసనలు ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా కొనసాగడానికి అనుమతించాలా, వద్దా అనే విషయమై దేశ సర్వోన్నత న్యాయస్థానం ఒక నిర్ణయాత్మక తీర్పు ఇచ్చింది. అత్యంత జాగరూకతతో వెలువరించిన ఈ తీర్పులో బహిరంగ ప్రదేశాలను నిరవధికంగా ఆక్రమించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రజాస్వామ్యంలో అసమ్మతి తెలిపే హక్కు ఉంటుందని పేర్కొంటూనే, నిరసనలు నిర్ణయించబడిన ప్రదేశంలో మాత్రమే జరగాలని నిర్దేశించింది. బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై నిరసన ప్రదర్శనలు నిర్వహించడం ఉద్యమహక్కు ఉల్లంఘనే అని, ఈ చర్య ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది కాబట్టి, చట్టం ప్రకారం అనుమతించబడదని సుప్రీంకోర్టు ప్రకటించింది. ట్రాఫిక్‌ను, ప్రజామార్గాన్ని అడ్డుకుంటున్నారనే ఆరోపణల నేపథ్యంలో షాహీన్ బాగ్‌లో ప్రదర్శనలు చేస్తున్న నిరసనకారులను అక్కడి నుంచి తరలించాలని కోరుతూ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందించిన తీరు వారిని నిరాశపరిచింది. షాహీన్ బాగ్ నిరసనలు ముగిసి చాలా కాలమైనప్పటికీ వాటి స్ఫూర్తితో ఢిల్లీలోనూ, దేశవ్యాప్తంగా చిన్న పట్టణాల్లోనూ మతం ఆధారిత పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా అనేక ప్రదర్శనలు జరిగాయి. ప్రభుత్వం సదరు నిరసనలు జాతివ్యతిరేకమని ముద్ర వేస్తూ, వాటిని నేరపూరిత చర్యలుగా ప్రకటించింది. 'నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే నిరసనలు', 'ప్రజామార్గాలు, బహిరంగ ప్రదేశాలను ఆక్రమించకుండా ప్రదర్శనలు జరుపుకోవాలి, అది కూడా తాత్కాలికంగా ఉండాల'నే సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్య అసమ్మతి హక్కుపై ఉక్కుపాదం వేసినట్లే ఉందని చెప్పక తప్పదు. అసమ్మతి తెలిపే హక్కు ప్రజాస్వామ్యంలో అంతర్భాగం అని అంగీకరించిన సుప్రీంకోర్టు నిరసన తెలిపే హక్కుకు చెల్లుబాటును ఇచ్చింది. గత ఏడాది డిసెంబర్ 15న ప్రారంభమైన షాహీన్ బాగ్ నిరసనలపై, కరోనావైరస్ మహమ్మారిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మార్చి 23న ఆంక్షలు విధించింది. కలిండికుంజ్-షాహీన్ బాగ్‌ల మధ్య కొనసాగిన నిరసనలు ఓఖ్లా అండర్‌పాస్‌ను దిగ్బంధం చేసే వరకు సాగి ఢిల్లీ-, నోయిడాల మధ్య ప్రయాణాల మీద తీవ్ర ప్రభావాన్ని చూపింది. ట్రాఫిక్ కష్టాల గురించిన ఫిర్యాదుల నేపథ్యంలో నిరసనకారులతో చర్చలు జరపడానికి, వారి డిమాండ్లను అర్థం చేసుకునే క్రమంలో నిరసనను సులభతరం చేయడానికి మధ్యవర్తులను నియమించారు. అయితే అత్యంత ఆశ్చర్యకరంగా, షాహీన్ బాగ్ కేసులో ఒక ఆర్టీఐ ప్రశ్నకు ప్రతిస్పందనగా వెల్లడయింది ఏమిటంటే- కలిండి కుంజ్, నోయిడా- ఢిల్లీ ప్రత్యామ్నాయ రహదారి మార్గాన్ని అడ్డుకున్నది నిరసనకారులు కాదు, ఢిల్లీ పోలీసులేనని. అక్టోబర్ 7న సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ఈ వాస్తవాన్ని విస్మరించింది. పరిపాలన అస్తవ్యస్తం కాకుండా దిగ్బంధనాలను తొలగించే బాధ్యత గురించి నొక్కి చెబుతూనే వాటిని తొలగించడంలో అధికారుల వైఫల్యం ఉందని సుప్రీంకోర్టు ఆక్షేపణ తెలిపింది. కోర్టు అనుమతి అవసరం లేకుండానే ప్రజలను అసౌకర్యానికి గురిచేసే నిరసనకారులతో వ్యవహరించడానికి ఈ తీర్పు పోలీసులకు అనుమతిస్తుంది. న్యాయస్థానాలు ఈ చర్యలకు కేవలం చట్టబద్ధతను మాత్రమే ఇస్తాయి. అంతేగాని ప్రజలపై ఇష్టరాజ్యంగా కాల్పులు జరపడానికి కాదన్నది ఈ తీర్పు సారాంశం. శాంతి భద్రతల పరిధిలోకి వచ్చే ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటం అనే అంశం మీద నిపుణులు ప్రశ్నలు లేవనెత్తారు. పబ్లిక్ ఆర్డర్ లేకపోవడం అనేది ట్రాఫిక్‌కు అంతరాయం కాదు, చట్ట నియమాలకు ముప్పు వంటిది. అల్లర్లు జరగడం, రాజ్యంపై పెద్ద ఎత్తున దాడి చేయడం వంటిదేనని సుప్రీంకోర్టు నిర్వచించింది. షాహీన్ బాగ్‌లో పబ్లిక్ ఆర్డర్‌ను ఉల్లంఘించినట్లు ఎటువంటి ఆధారాలు లేవు. 2018 నాటి మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు తీర్పును, ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ప్రదర్శనలకు సంబంధించిన మరో కేసును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావిస్తూ శాంతియుత నిరసనలు, ప్రదర్శనల కోసం షాహీన్ బాగ్ ప్రాంతాన్ని పరిమితంగా ఉపయోగించుకోవటానికి సరైన యంత్రాంగాన్ని రూపొందించాలని పోలీసులను ఆదేశించింది. నిరసన తెలిపే హక్కును గౌరవిస్తూనే, రహదారుల దిగ్బంధనాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని, కేసుకు కేసుకు మధ్య కొన్నిసార్లు కోర్టుల దృక్పథం మారవచ్చని, కాబట్టి సార్వత్రిక విధానం ఉండకూడదని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. అసమ్మతి, క్రమానుగత నిరసన నిర్వహణ మధ్య ఉన్న సున్నితమైన సంబంధం విషయమై సుప్రీం కోర్టు వలస పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని ప్రస్తావించింది. వలస పాలనకు వ్యతిరేకంగా ఉన్న పూర్వపు అసమ్మతి పద్ధతిని, ప్రస్తుత స్వయం పాలిత ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసమ్మతితో సమానం చేయలేమని పేర్కొంది. విధుల పట్ల బాధ్యతతో కూడిన నిరసన తెలిపి, అసమ్మతిని వ్యక్తం చేసే హక్కును రాజ్యంగం ఇస్తుంది. నిర్ణయించబడిన ప్రదేశాలలో మాత్రమే నిరసన తెలపాలని సుప్రీంకోర్టు ఖండితంగా చెప్పింది. ఈ దృష్ట్యా ఢిల్లీలో నిరసనకారులు ఎంపిక చేసుకోవల్సిన ప్రదేశాల రెండే రెండు ఉన్నాయి. అవి: జంతర్ మంతర్ లేదా రామ్ లీలా మైదాన్. ఈ తీర్పు నగరంలోని ఇతర ప్రాంతాలలో నిరసనలను నివారించే సాధనంగా మారవచ్చు. కాబట్టి ముందస్తు షరతులతో నిరసనలను అనుమతించాల్సి ఉంటుంది. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలను సమీకరించడం, ప్రజల కదలికలు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తాయనేది స్పష్టం. మరి ఇదే సమయంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలకు కూడా సుప్రీం కోర్టు కోర్టు పరిశీలనలు వర్తిస్తాయా? సామాజిక మాధ్యమ వేదికలు ఏకధ్రువ ప్రభావిత ఉద్యమాలను సృష్టించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు విమర్శించింది. సాంకేతిక పరిజ్ఞానం డిజిటల్ ఉద్యమాలను సాధికారపరచడానికి ఎంతలా దోహదపడుతుందో అదే సమయంలో ఆ ఉద్యమాల బలహీనతకు కూడా అవకాశం కల్పిస్తుందని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, అనిరుద్ధ బోస్, కృష్ణ మురారిల ధర్మాసనం పేర్కొన్నది. ఈ వ్యాఖ్య సామాజిక మాధ్యమాల భిన్న దృక్పథాలకు అద్దం పడుతుంది. సోషల్ మీడియా సంభాషణలపై కఠినమైన చట్ట నియమాలను అమలు చేయడానికి సుప్రీంకోర్టు తీర్పు ఊతమిచ్చింది. వాస్తవానికి నిరసనకారులు ఎందుకు షాహీన్ బాగ్ లేదా ఇతర బహిరంగ ప్రదేశాలలో సమావేశమయ్యారో కోర్టు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యంలో నిరసనలను ప్రభుత్వ అభీష్టానికి అనుగుణంగానో, ప్రభుత్వ దృక్పథానికి సానుకులంగానో వ్యక్తం చేయలేము. నిరసన వేదికలు కేవలం ఏకాభిప్రాయ ప్రకటనకు మాత్రమే అనుకులంగా ఉండే సాధారణ కేంద్రాలుగా ఉండకూడదు. పాత అనమానతలు, వివక్షలను తొలగించడానికి కొత్త అవసరాలకు, డిమాండ్లకు కూడా ఇవి వ్యక్తీకరణ వేదికలు కావాలి. మన రాజ్యాంగం హామీ ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కులలో అసమ్మతి హక్కు ఒకటి. ఒక వ్యక్తి చట్టాన్ని ఉల్లంఘించనంతవరకు లేదా కలహాలను ప్రోత్సహించనంతవరకు, ప్రతి ఇతర పౌరుడి నుంచి, అధికారంలో ఉన్నవారి నుంచి భిన్నంగా ఉండటానికి, తాను నమ్ముతున్న వాటిని ప్రచారం చేయడానికి అతనికి హక్కు ఉంది. ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి అసమ్మతి హక్కు అత్యంతావశ్యకం. ఒక దేశం సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలన్నా, ఆర్థిక హక్కులతో పాటు పౌరహక్కులు కూడా పరిరక్షించబడాలన్నా అసమ్మతిని అనుమతించాలి. ప్రజాస్వామ్యంలో అసమ్మతిని జాతి వ్యతిరేకతగా ముద్ర వేయడానికి, నిరసనలను వెలిబుచ్చే హక్కును నియంత్రించడానికి రాజ్యం సృష్టిస్తున్న భయానక వాతావరణం వాక్ స్వాతంత్రంపై నీళ్ళు చల్లేదిగా ఉందని జస్టిస్ చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హమైనవి.

బహుభాషా నేత్రం- దేశప్రగతికి సూత్రం"

బంగారు బతుకమ్మ

ఆడపడుచులు అందరూ కలిసేరు
రంగురంగుల పూలనే తెంచేరు
తంగేడు గునుగు పూలను తెంచేరు
బంతి చామంతి లను కోసేరు
తీరొక్క రంగు పూలను తెంచేరు
అందంగా బతుకమ్మను పేర్చేరు
బొడ్డెమ్మ చప్పట్ల ఆటలు ఆడారు
బతుకమ్మ ఉయ్యాల పాటలు పాడేరు
నవరాత్రుల పాటు ఘనంగా జరిపేరు
బతుకు నివ్వమని బతుకమ్మ నడిగేరు
బతుకమ్మ ఉయ్యాల పాటలే పాడేరు
నవ రాత్రుల యందు ఘనంగా జరిపేరు
కష్టసుఖాలను ఉయ్యాల పాటలో తెలిపేరు
ప్రేమ అనుబంధాలను పెంచుకునేరు
భక్తి భావంతో కూడిన చరిత్రలే చెప్పేరు
పురాణం మేళవిస్తూ పాటలే పాడేరు
తెలంగాణ సంస్కృతి నెల్ల చాటేరు
బతుకమ్మ లో వుంది తెలంగాణ అస్తిత్వం
జరుపబడుతున్నది బతుకమ్మ శతాబ్దం
కథలు గా చెప్పుకునే ప్రచారాలు ఎన్నో
నవాబు భూస్వాముల పెత్తందార్ల పాలనలో
ఆడపడుచుల బతుకమ్మ కోలాహలం చూడాలి
హొరెత్తే ఉయ్యాల పాటలు వినాలి
అంబరాన్ని అంటే బతుకమ్మ సంబరాలు
చూడాలి తెలుగు లోగిళ్ళలో ఆనందాలు
తీరొక్క రంగుల పువ్వుల బతుకమ్మ
ఆడపడుచులు ఆడే బంగారు బతుకమ్మ

రచన:యం.తారాసింగ్,
జిల్లా:నాగర్ కర్నూల్.

అగాధమగు జలనిధి అడుగున ఉన్న ఆణిముత్యాన్ని అందుకోవడానికి, తలక్రిందులగానైనా చేరి అందుకోమన్నాడో జ్ఞాని! ఎక్కడ విజ్ఞానమున్నా స్వ,పర బేధంలేకుండా స్వీకరించడమే జ్ఞానాన్వేషికుండవలసిన లక్ష్యజిజ్ఞాస. అంతపెద్ద చైనా, రష్యా, మరియు అధిక వలస దేశాలపై భాషాధిపత్యం గల స్పెయిన్, ఫ్రాన్స్, పోర్చుగీస్, ఇంకా అరబ్ దేశాలకు చెందిన పౌరులెవరైనా గాని, అభివృద్ధి చెందిన దేశాలతో లేదా మరే ఇతర దేశంతోగాని, కనీసం మన దేశంతోనైనా విద్య, వైజ్ఞానిక వ్యాపార లావాదేవీలను వారివారి మాతృభాషలో జరుపగలరా? అలా ఎప్పటికీ జరుపజాల లేనంతగా ఆంగ్లం తన ఆధిపత్యాన్ని యధేచ్ఛగా చాటుకుంటూనే నేటి ఈ ఉచ్ఛ స్థితికి చేరుకుందనేది నిర్వివాదాంశం. అలాంటివాటికి ఇంగ్లీషే వారధి కాదు అని అనగలమా?

ఇక ప్రాచీన విజ్ఞాన బాండాగరాలకు తల్లివంటి లాటిన్, గ్రీకు భాషలలోని గ్రంథాలను ఇపుడు కనీసం ఆయా దేశ విద్యార్థులు కూడా వాటి వైపు కాక ఆంగ్ల అనువాదాలనే ఆశ్రయిస్తున్నారు. ఎందుకంటే, వాటి తదనంతర విస్తృత పరిశోధనల కాలాన్ని కూడా ఆంగ్లం ఎపుడో ఆక్రమించడమే కాక క్లిష్టమైన లాటిన్,గ్రీకు పదాలను కూడా తనలో విలీనం చేసేసికొని అవికూడా ఆంగ్లమే అన్నంతగా ఆక్రమించుకొంది! అలాగే నేడు విస్తృతమైన అంతర్జాతీయ విద్య, వైజ్ఞానిక బోధన, పరిశోధనలకు అత్యధిక ఆచార్యులు అందుబటులో ఉన్నది ఆంగ్లనేపథ్యంతోనే! కారణం దేశభక్తిని ఇనుమడింపజేసుకొన్న ఇంగ్లీషువారి వలస విధానంతో ప్రపంచ నలుమూలలా జయించి, వ్యాపించి అప్పటికే ఉచ్ఛస్థితిలో ఉన్న లాటిన్, గ్రీకు భాషల పట్టును క్రమేణా తప్పించడంలో సఫలీకృతులైనారు. అంత చిన్న దేశానికి ఇది ఎలా సాధ్యమైందనేది ఒక్కసారి నెమరు వేసుకొంటే కూడా, మనం అనాదిగా విస్మరిస్తూ వస్తున్న శాస్త్రీయ విద్యావిధాన దృక్పదమే మన వెనుకబాటుకు మూలమని ఇట్టే తేటతెల్లమౌతుంది! దానికి కూడా కారణం, అప్పటికే మానవ వికాసానికి వలయు ఎన్నో ఆధునిక ఆవిష్కరణలను ఆవిష్కరించి గ్రంథస్థం చేసిన నాటి ప్రపంచ భాషలను మనం అందిపుచ్చుకొని సకాలంలో అధ్యయన వనతులు కల్పించుకోలేక పోవడమే! ఇవేమీ ఆచరణలోకి తీసుకోకుండా, అలనాటి మన ఆలోచనా విధాన నిర్ణయాలను ముందుచూపులేకుండా, ఏం ఆశించి, ఈ దేశ భవిష్యత్తరాలకు ఎలాంటి విద్యాభవిష్యత్తును, సాంకేతిక ఉన్నతిని అందించాలని ఈ దేశపు కుహనా మేధావులు ఆలోచిస్తున్నారో అని, కొండొకచో ఒక అర్థంకాని ఆవేదన! ఏదేశ సంస్కృతి సాంప్రదాయాలైనా ఆ దేశ మాతృభాషలోనే పురుడు పోసుకుంటాయి. వాటికి విస్తృత ఎల్లలైతే మాత్రం ఉండవు. ప్రతి దేశం వాటిని కాపాడుకోవడానికి, పరాయి దేశసంపర్కాన్ని భయంకరంగా తిరస్కరిస్తాయి, కారణం సాంస్కృతిక ఆక్రమణకు ఎక్కడ లోనైపోతామో అనే అభద్రతా భావం. ఇక్కడే అతి కీలక అంశం దాగుంది. సంస్కృతి సాంప్రదాయాలు మానవ వికాసంతోబాటు, కాలపరీక్షకు తట్టుకొని, దేశపౌరుల ఉన్నత జీవన ప్రమాణాలకు బాటలు వేయాలి తప్ప ఏ కోశానా స్తబ్ధత లేదా తిరోగమన దశకు దారితీయరాదు. దీనికి మనంతగా మనం గీసుకొనే లక్ష్మణరేఖలు కాక, అంతర్జాతీయ అభివృద్ధి సూచీలను, ఆవిష్కరణలను ధీటుగా సాధించే దిశలో తన దేశ పౌరులకు దిశానిర్దేశం చేసి, ప్రపంచ దేశాల చెంత తన ఆధిఖ్యతను సొంతం చేసుకోవాలి, అదే ఏదేశానికైనా గీటురాయి. లేకుంటే నేటి పోటీ ప్రపంచంలో అనామకంగా మారి, దేశ పౌరుల బంగారు భవిష్తత్తును ఫణంగా పెట్టి, మరోదేశానికి దాసోహం కాక తప్పదు. ఇదే నగ్న సత్యాన్ని ఎంత సమర్థవంతంగా ఆచరించాలనే విధానాలు, పాలనా పగ్గాలు అందుకొనే వర్గాలకు పగడ్బంధీ ప్రణాళికలు కావాలి! అలా కాక కొన్ని వర్గాలు, ప్రజాస్వామ్యపు లొసుగులతో అధికారాన్ని అందుకొని కేవలం తమ పరిమిత వర్గాల స్వార్థప్రయోజనాలకే పరిమితమై, దూరదృష్టి కోల్పోయి, అపరిమిత వర్గాల ఆశలను అధిమిపడితే అది దేశ ప్రగతికి అరాచక తిరోగమనం కాక మరేం కాదు. ఇలాంటి అనేక రుగ్మతలనుండి తన ఇబ్బడిముబ్బడి జనాభాతో సతమతమౌతూకూడా ఈ మధ్యకాలంలో, తన కఠోర నిర్ణయాలతో, ఎలాంటి దుర్నీతినైనాసరే ఆచరించి మరీ ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించాలనే అకుంఠిత దీక్షతో సాగుతూ మనకు ప్రక్కలో బాకులా తయారౌతున్న "చైనా" కూడా మన ఔన్నత్యానికి ఎలాంటి సవాలు విసరగలగుతోంది? అంతెందుకు, రెండవ ప్రపంచ యుద్ధంలో చితికి శల్యమైన "జపాన్", తన సాంస్కృతిక ఔన్నత్యానికి పుటం వేసుకొని మరీ,టెక్నాలజీకి కేరాఫ్ అడ్రస్ గా మారి మరీ తన అభివృద్ధి ఆధిక్యతను, అనతికాలంలోనే సంతరించుకోవడం మనకు తెలియనిదా? దానినుండి మన మెలాంటి సాంకేతిక సవాలుకు సన్నద్ధమైన్నట్టు? నేటివరకు యద్ధమంటేనే తెలియని పౌరులతో ప్రపంచ ఖజానాగా వెలిగిపోతోన్న స్విట్జర్లాండు, మనుకు తెలినీ మన నల్లకుబేరులకు స్వర్గధామమై మన దేశానికి ఎలాంటి నిర్వహణా సవాలు విసురుతోంది? ఇక చిరకాల మిత్రుడు పూర్వపు "రష్యా", తన పౌరుల అభీష్టం మేరకు ముక్కచెక్కలైనా కూడా, కూడా తన అభివృద్ధి బాటకు ధోకాలేకుండా చూసుకొంటూ నేటికీ అందిస్తున్న ఆ ఆవన్న హస్తాన్ని జీవితాంతం అందుకొంటూ ఉందామా? అప్రస్తుతం అనిపించే ఈ కొద్ది ఉదాహరణలు, కేవలం ఆయా దేశాలు అన్నిటికీ వాటి వాటి మాతృభాషల వలయాల నుండి బైటకు రాకుండానే సాధించాయా, అనే ప్రశ్నను ఉత్పన్నం చేయడానికి చేసిన ప్రయత్నం మాత్రమేఈ భూమిపై మానవ ఆవిర్భావం అనేక చోట్ల ఏకకాలంలో జరిగినప్పటికిని, ఆ కాలంలో కమ్యూనికేషన్ వ్యవస్థ లేకనే, ప్రపంచం ఒక కుగ్రామంగా మారడానికి ఇంతకాలం పట్టింది. దానికి తదనంతర కాలంలో మానవుల మధ్య సంతరించుకొన్న బహు భాషాపరిజ్ఞానమే దోహదపడిందనేది తిరుగులేని సత్యం. ఇక మానవ వికాసానికి,సమాజిక అవగాహనకు,అరమరికలు లేని సహ-సుఖజీవనానికి ఈ భాష యొక్క ప్రాముఖ్యత వెలకట్టలేనిది. అదే ఎవరి భాషకు వారు పరిమిత మై ఉండి ఉంటే, ఒకరి భావం మరియొకరికి అర్థంకాక, నేటికీ ఆ ఆటవిక సంస్కృతే ఉండేదనుటలో అతిశయోక్తి లేదు. ఈ దేశంలో బ్రిటిష్ వారి ఆగమనం నాటి తొలినాళ్ళలో, కొద్దిపాటి చదువుండి వారితో మమేకమైన కొన్ని వర్గాలకే ఆంగ్లంపై పట్టు పెరిగి, వారి ద్వారా దొడ్డిదారిని లాలూచీ మేళ్ళు పొందిన వారంతా, నాడే ఈ ఆంగ్ల చదువులకు మిగతా వారినంతా దూరం పెట్టారు. అదే వరవడి నేటికీ కొనసాగిస్తున్నారు కూడా! దీనికి సజీవ సాక్ష్యమే నేడు విదేశాలలో డాలర్లు, పౌండ్-స్టెర్లింగులు ఇబ్బడిముబ్బడిగా ప్రోగుచేసుకొంటున్న వారి వారి వారసుల విదేశీ మోజులు! ఈ దేశపు గ్రామీణులకు, అందునా ఆంగ్లానికి దూరమైన సామాన్యులకు ఆ అవకాశం అందని ద్రాక్షే! వీరంతా అదే భాషద్వారా ఆయా అవకాశాలకు ఎగబ్రాకినవారు, ఆ వర్గాలకు గట్టిపోటి ఇస్తారనే అభద్రతా భావం కూడా ఆంగ్లంపై విషప్రసారం, మాతృభాషపై లేని మక్కువ వైపు మొగ్గుకు నిరంతర ఘర్షణ సృష్టిస్తున్నారు. ఇది ఎంత మాత్రం వాంఛనీయం కాదనేది జగమెరిగిన సత్యం! "అందరికీ నాణ్యమైన విద్య-అందరికీ అపరిమిత అవకాశాలు" అనేది మన నినాదం కావాలి. ఏ భాషానేపథ్యంతో అంబేద్కర్ నాడు అనేక దేశాలు తిరిగి, ప్రపంచ వ్యవహారశైలిని, అధ్యయనం చేసి ఈ దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించారు? ఏ భాషా పరిజ్ఞానంతో గాంధీ, నెహ్రూలు బ్రిటిష్ వారితోనేకాక అంతర్జతీయ వేదికలపై ఈ దేశ ఔన్నత్యాన్ని, స్వాతంత్ర్య కాంక్షను రగిలించారు? ఆంగ్లమేకదా నాటి ఆయుధం! భావ వ్యక్తీకరణా స్వేచ్ఛా, స్వచ్ఛతలకు అలాగే ప్రాథమిక స్థాయిలో చదువుపై అవగాహన పెంచుకోవడానికి, మాతృభాషే అత్యున్నత యానకం! అలా అని సర్వాంతర్యామిగా వెలుగొందుతూ, ఉన్నత విద్యా పరిశోధనలకు నిలయమైన ఆంగ్లంపై పట్టులేకుంటే, విద్యార్థి కూపస్థ మండూకంలా మిగిలిపోయే ప్రమాదం ఉంది. అందుకే ప్రాథమిక స్థాయిలో మాతృభాషపై పట్టు, ఉన్నత విద్యాస్థాయిలో ఆంగ్లం మరియు ఇతర ప్రగతిశీల భాషలపై పట్టు అత్యవసరం! ఈ దేశపు ప్రతి విద్యార్థికి ప్రాథమిక స్థాయినుండి ఈ తరహా ఆంగ్లంపై అవగాన కల్పించి, వారి ఉన్నత విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా శాస్త్రీయ విద్యలో తీర్చిదిద్దిన నాడు, అత్యధిక యువ శక్తిగల భారత దేశం అనతికాలంలోనే అన్నింటా అగ్రగామిగా నిలుస్తుందనుటలో సందేహం లేదు! దానికి ప్రాథమిక స్థాయినుండి సమాంతరంగా సరైన ఆంగ్లబీజాలు నాటాల్సిన అవసరమెంతో ఉంది!

పొలమూరి ప్రసాదరావు
9440147978
సామాజిక, పర్యావరణ మరియు సాంకేతిక విషయ నిపుణుడు

ప్రజాస్వామ్యాన్ని కూనిచేస్తున్న ప్రభుత్వం

ఎంపీ బండి సంజయ్ అరెస్ట్ దాడి అప్రజాస్వామికం - మోరపల్లి సత్యనారాయణ రావు

జగిత్యాల, అక్టోబర్ 27 (ప్రజపాలన): జగిత్యాల జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. దుబ్బాక ఉప ఎన్నికల సమయంలో బీజేపీ అభ్యర్థిని రఘునందన్ ను రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరెస్ట్ కు నిరసనగా జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద రోడ్ పై బైఠాయించి రాస్తారోకో నిరసన తెలిపారు. సిద్దిపేట సీపీ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమండ్ చేస్తూ రోడ్డుపై అరగంట పాటు ధర్నా నిర్వహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. బీజేపీ శ్రేణులను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్ తరించిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా స్వామ్యన్నీ కూని చేస్తూ రాచరికపు పాలన సాగుతోందని ఒక ఎంపీని అరెస్టు చేయాలంటే పార్లమెంట్ స్పీకర్ అనుమతి కావాలని అరెస్ట్ చేసిన సిద్దిపేట్ పోలీసు కమిషనర్ ను సస్పెండ్ చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ కృష్ణవంశీ పవన్ సింగ్ జున్ను రాజేందర్ దివాకర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు సిఐ రాజేష్ ఎస్ఐలు బి.శంకర్ నాయక్ కిరణ్ అనిల్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనలు..

బీరువూర్, అక్టోబర్ 27 (ప్రజపాలన): బీరువూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలపారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ రాస్తారోకోలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బొరె నగేష్ కోమన్ పల్లి సర్పంచి సీపతి రమేష్ సత్యం గౌడ్ సబ్బా దేవరాజం మార్కండేయ గుమ్ముల నరేశ్ లక్ష్మణ్ రాజు ఆడెపు రమేష్ ప్రతాప్ కిషన్ తిరుపతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది:సర్వ బాబు యాదవ్

మేడిపల్లి, అక్టోబర్ 27 (ప్రజాపాలన) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలో నష్టపోయిన ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రామంతపూర్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు సర్వ బాబు యాదవ్ అన్నారు. డివిజన్లోని ఓల్డ్ రామంతపూర్లో వరద బాధితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 10 వేల ఆర్థిక సహాయాన్ని సర్వ బాబు యాదవ్ బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాగ రవీందర్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

మేడిపల్లి, అక్టోబర్ 27 (ప్రజాపాలన) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

బిజెపి నాయకులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి ధర్నా

వలిగొండ ప్రజాపాలన: దుబ్బాకలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పై దాడి చేసిన పోలీస్ కమీషనర్ జోయల్ డేవిడ్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక బిజెపి నాయకులు ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భముగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ మాట్లాడుతూ దుబ్బాక ఉపఎన్నికల్లో ప్రజాస్వామ్యయుతంగా జరగాల్సిన ఉపఎన్నికను తెరాస నాయకులు గెలవలేమనే అక్కసుతో బిజెపి అభ్యర్థిపై,బండి సంజయ్ వారి బంధువులు ముఖ్య నాయకులపై కమీషనర్ జోయల్ దేవిడ్,పోలీసులు దాడి చేసిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ నాగలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతూరి సత్తయ్య,బందారపు లింగస్వామి,రాచకొండ కృష్ణ,కణతాల అశోక్ రెడ్డి,మైసోళ్ల మత్స్యగిరి,బచ్చు శ్రీనివాస్,మాటూరి శివకుమార్,దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వలిగొండ ప్రజాపాలన : మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల రామచందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఫైళ్ల ఫౌండేషన్ ద్వారా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎంపిటిసి తుమ్మల వెంకటరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలిమినేటి సత్యనారాయణ టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పుల స్వామి నాయకులు మాసంపల్లి శ్రీరాములు,మాసంపల్లి నర్సింహ,దనీరేకుల లింగయ్య,పావిరాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బి.జె.పి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టులపై నిరసన

బి.జె.పి అధ్యక్షులు చక్రపాణి,ధర్మపురి కన్వీనర్ కొమ్ము రాంబాబు

వెల్గటూర్, అక్టోబర్ 27 (ప్రజాపాలన) : బీ.జె.పి రాష్ట్ర ఆదక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ వెల్గటూర్ మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో, మంత్రి హరీష్ రావు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వెల్గటూర్ మండల బి.జె.పి మండల శాఖ ఆదక్షులు తంగాలపెల్లి చక్రపాణి, ధర్మపురి ఆసెంబ్లీ బి.జె.పి కన్వీనర్ కొమ్మ రాం బాబు ఆధ్వర్యములో మంగళవారం రోజున నిరసన వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుంత సంతోష్ కుమార్, తాడువాయి శ్రీనివాస్ రెడ్డి, బండారి గంగాధర్, ధర్మాజీ గంగారాం, మాజీ బి.జె.పి మండల శాఖ అధ్యక్షులు సంకోజ్ తిరుమల చారి, రాజరంపల్లి ఎం.పీ.టీ.సీ గాజుల మల్లేశం, క్యాతం సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శులు రాయిల్ల రాజు, జక్కల శేఖర్, పట్టణ కార్యదర్శి మేరుగు సుభాష్ గౌడ్, ఉపాదక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్, ఒ.బి.సిమోర్చా ఆదక్షులు కందికట్ల రాజేశం, కిసాన్ మోర్చా ఆదక్షులు రావు హనుమంతరావు, బీ.జె.వై. యం ఆదక్షుడు దేవి రవీందర్, ఐటీ సెల్ కన్వీనర్ లోక సంతోష్ రెడ్డి,గుమ్ముల సతీష్, నవీన్, తిరుమల ప్రమోద్, నాగరాజు శేఖర్, సంఘ వెంకటగిరి, బుద్ధె బాపు, పొన్నం నరేశ్, అమ్ముల నరేష్, గోపి,దేశముఖ్,గడ్డం శ్రావణ్ రెడ్డి, గాగిరెడ్డి అఖిల్ రెడ్డి,గౌరిశెట్టి భూపతి తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ పూర్ గ్రామంలో పర్యటించిన కలెక్టర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజాపాలన) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు వేదికలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాల నిర్మాణపు పనులతో పాటు గ్రామంలో పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలు, నీటి సరఫరా పనులను పరిశీలించి పలు సూచనలు చేశామని జిల్లా కలెక్టర్ పౌసుమీ బసు తెలిపారు. మంగళవారం జిల్లా పరిధిలోని పెద్దేముల్ మండలానికి చెందిన గోపాల్ పూర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారితో కలిసి గోపాలపూర్ గ్రామంలో నిర్మిస్తున్న రైతు వేదిక భవన నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణపు పనులు నత్తనడకన నడుస్తున్నందున, రాత్రి, పగలు లేబర్ ను పెంచి చేయాలన్నారు. విద్యుత్ సదుపాయం లేక పనులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ రాములు తెలపగా, కలెక్టర్ సంబంధిత విద్యుత్ శాఖ ఏఈ తో మాట్లాడుతూ వారం రోజుల్లో అత్యవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి రైతు వేదికకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సూచించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న స్మశాన వాటికను ఈ సందర్భంగా పరిశీలించారు. సెంటిమెంట్ ప్రకారంగా ప్రస్తుతం ఉన్న రైతు వేదికను మరో స్థలంలో కట్టాలని ప్రజలు కోరగా కలెక్టర్ స్పందిస్తూ తగు స్థలాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో అధికారులు స్థానికులతో కలిసి కలియతిరిగారు. గ్రామంలో ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగడం లేదని మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని ప్రజల ఫిర్యాదు మేరకు గ్రామ కార్యదర్శి కార్తీక్ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డిపిఓ రిజ్వానకు ఆదేశించారు. మిషన్ భగీరథ వాల్ లో మురికి నీరు చేరడం, స్కీం బోరు వాటర్ పైప్ లైన్ లీకేజీ, గ్రామంలో రోడ్లపై ప్రవహిస్తున్న మురికి నీరు అసంపూర్తిగా ఉన్న మురికి కాల్వలను పరిశీలించి అధికారులపై అసహనం వ్యక్తం పరిచారు. మల్టీ పర్పస్ వర్కర్లతో నిర్విరామంగా పని చేయించి అన్ని కాలువలను పరిశుభ్రం చేయించాలని ఎంపీఓ గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో అవసరమైన చోట కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించేందుకు ఏపీడిని ఆదేశించారు. మూడు రోజులు ఎంపిఓ గ్రామంలోనే ఉండి పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామ ప్రజలందరూ అధికారులకు సహకరించి అన్ని పనులు పూర్తి చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఆర్ డి ఓ అశోక్ కుమార్, ఎంపీడీవో పవన్ కుమార్, పిఆర్ డిఈ వెంకట్రావు, సర్పంచ్ రాములు, పిడిడి ఆర్ డిఎ కృష్ణం తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతుకు ఆర్థిక సాయం

వలిగొండ ప్రజాపాలన : మండల పరిధి లోని గురునాద్ పల్లి గ్రామంలో కల్లూరి గౌరమ్మకు చెందిన వరి పైరు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేతికొచ్చిన పంట నీటమునిగి నష్టపోయిన సందర్భముగా రైతుకు అండగా ఉంటామని అంటూ హైదరాబాద్ కు చెందిన విఐపి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వారికి తోచిన సాయంగా 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దెల హరీష్,వంగాల వెంకటేష్,బీ నవీన్ గౌడ్,ముప్పిడి నరేష్,నవీన్ యాదవ్,నర్సింగ్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్ పై దుర్మార్గపు చర్య..

సారంగాపూర్, అక్టోబర్ 27 (ప్రజపాలన): సారంగాపూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. బిజెపి నాయకుడు జిల్లా దిశ అభివృద్ధి కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్ పై ప్రభుత్వం చేస్తున్న పిరికిపంద చర్యగా ఖండిస్తూ మరియు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ సారంగాపూర్ మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు బద్దెల గంగరాజం కలాగిరి మధు తెలు నరేష్ ఆనంతుల స్వామి ప్రసాద్ శాంతయ్య ప్రమోద్ గంగారెడ్డి మల్లేష్ మోదిగం మల్లేష్ గొల్లపెల్లి తిరుపతి పాల్గొన్నారు. ఎస్ఐ శీలం రాజయ్య అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు.

దుబ్బాక లో బి.జె.పి ఇంటింటి ప్రచారంలో మైనార్టీ నాయకుడు ఎం.డి బషీర్

వెల్గటూర్, అక్టోబర్ 27 (ప్రజాపాలన) :దుబ్బాక ఉప ఎన్నికల్లో బాగంగా బీ.జే.పీ రాష్ట్ర నాయకులు ఎం.డి బషీర్ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గంలో బి.జె.పి అభ్యర్థి రఘునందన్ రావు కు మద్దతుగా బీ.జే.పీ సీనియర్ నాయకులు ఎం డి బషీర్ ప్రచారం నిర్వహించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ లో ఇంటింటికి తిరుగుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ చారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బి.జె.పి చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఇంటికి వివరిస్తూ బీ.జే.పీ అభ్యర్థి రఘునందన్ రావు గెలిపించాలని మైనార్టీ నాయకులు ఎం.డీ బషీర్ కోరారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

బిజెపి కార్యకర్తలపై లాఠీ చార్జ్ చేయడం అమానుషం

బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ కోకట్ మాధవరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజాపాలన) : బిజెపి కార్యకర్తలపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషమని బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ న్యాయవాది కోకట్ మాధవరెడ్డి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్‌లో అత్యాచారం జరిగితే కొన్ని రాజకీయ పార్టీలు, కొన్ని వర్గాలు సిఎం యోగి ఆదిత్యనాథ్ ను రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరిగిన అత్యాచారానికి ముఖ్యమంత్రికి సంబంధం లేదని చెప్పి, ఎన్కౌంటర్ చేయించారు. జహీరాబాద్ కు చెందిన అమ్మాయిని హైదరాబాదుకు తీసుకెళ్లి అత్యాచారం చేస్తే వారిపై ఎలాంటి కేసులు పెట్టలేదు మన పోలీసులని ఆరోపించారు. దుబ్బాకలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు దారి తీసిందని అన్నారు. అన్యాయాన్ని సమర్థవంతంగా అరికట్టాల్సిన పోలీసులే టిఆర్ఎస్ కార్యకర్తల్లాగా వ్యవహరిస్తుంటే కంచే చేను మేసిన చందంగా ఉందని దెప్పి పొడిచారు. రాష్ట్ర అధ్యక్షుని కాలర్ పట్టుకొని లాగడం పోలీసుల జులుం బట్టబయలైందని అన్నారు. పూర్తి మెజారిటీతో ప్రజల మన్నన పొందిన ప్రజానాయకున్ని అవమానపర్చడం వికారాబాద్ జిల్లా బిజెపి శాఖ తీవ్రంగా ఖండిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కెపిరాజు, బుస్సా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ అవినీతిని అరికట్టేందుకు సిద్ధం

బెల్లంపల్లి (ప్రజా పాలన) : తాండూర్ మండలంలోని బిజెపి మండల కమిటీ సభ్యుల నేతృత్వంలో రామగౌని మహీధర్ గౌడ్ నాయకత్వ ఆధ్వర్యంలో మంగళవారం రోజున తాండూర్ సి ఐ బాబురావు గారికి పిర్యాదు ఇవ్వడం జరిగింది. ఇందులో నిన్నటి దుబ్బాక ఉప ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఈ టిఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ కుట్రలు చేస్తూ రఘునందన్ రావు గారి మామ గారి ఇంట్లో పోలీసుల ప్రమేయంతో సి పి జోయల్ డేవిస్ సహకారంతో నోట్ల కట్టలను పెట్టడానికి ప్రయత్నించిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా హరీష్ రావు యొక్క కుటిల రాజకీయ నీచమైన బుద్ధిని తెలిసేల చేశాయి. ఈ విధంగా ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికలను ఆటంక పరుస్తూ ప్రత్యర్థుల పై పోలీస్ ఆఫీసర్ లతో దాడులు చేయించడం సరికాని పనిగా సూచించడమైనది ఇన్ని రోజులుగా టిఆర్ఎస్ యొక్క అవినీతి ప్రజా ప్రతినిధులు మరియు నీచమైన ప్రభుత్వ ఉద్యోగుల చౌకబారు పనితీరుల వల్ల రాష్ట్ర ఖజానా అప్పులపాలు లో చేరి ప్రతి తెలంగాణ పౌరుడి పై భారం పెరిగింది ఇకనైనా అభివృద్ధి పథంలో నడుస్తుంది ఏమో అని చూసిన ఎదురు చూపులు నిరాశ నిస్పృహలతో తెలంగాణ అధోగతి పాలు అయ్యేలా ఉందని ఇకనుండి బిజెపి నాయకత్వం సహనాన్ని విడిచిపెట్టి ఈ అవినీతి ప్రభుత్వం యొక్క భరతం పట్టెంత వరకు విశ్రమించేది లేదని పత్రికా ముఖంగా హెచ్చరించడం అయినది రాష్ట్రంలో అడుగడుగునా టిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క దిగజారుడు తనాన్ని పనికి మాలిన రాజకీయ ఎత్తుగడలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని నోట్లతో ప్రభుత్వ అధికారులను ఉపయోగించుకుంటూ ఇంకా ఎంతోకాలం అధికారాన్ని అనుభవించడం సాధ్యం కాదని టిఆర్ఎస్కు చరమగీతం పాడే సమయం త్వరలోనే ఉందని హెచ్చరించారు అంతేకాకుండా ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎంపీ పంచాయతీ రాజ్ ఎమ్మెల్సీ ఎం పి టి సి ఎన్నికల అన్నిటిని ఏకగ్రీవ ఎన్నిక మార్చడానికి చేసిన కుట్రలు చేపడుతున్న రాజకీయ ఎత్తుగడలని ఎప్పటికప్పుడు ప్రజల ముందు కనబడుతున్నా టిఆర్ఎస్ నాయకులు మాత్రం కళ్ళు మూసిన పిల్లిలా అరాచకాలకు సిగ్గుచేటని తెలిపారు ఇక అరాచక పోలీస్ వ్యవస్థ నిజాం నిరంకుశ రజాకార్ల వైఖరిని కొనసాగిస్తూ ఎన్నికల్లో డబ్బులను జల్లుతో మందు మాంసాలను పంచుతూ దొరికిన టువంటి టిఆర్ఎస్ నేతలను నేర చరిత్ర ఉన్న నేటి అధికార ప్రతినిధులను విడిచిపెట్టి అమాయకులు అయినటువంటి ఇతర పార్టీ నాయకుల పైన పేదరికంలో ఉన్న పేదవారి పైన ప్రతాపం చూడడం సిగ్గుచేటు అయినటువంటి విషయంగా ప్రతిఘటించారు ఇవే కాకుండా గత 12 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఒకటి కాదు రెండు కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో వేల అక్రమాలకు ఆద్యం పోస్తూ కాంట్రాక్ట్ రాజకీయ పాలనను మీడియా ల సహకారంతో చేస్తుంది దీనిలో ప్రశ్నించే వారు ఎవరైనా కూడా ఉంటే వారిపైన మీడియా పరంగా పోలీసు పరంగా రాజకీయ పరంగా దాడులు జరిపిస్తూ హింసించడం ఇది ఒక రాక్షసానందం గా విమర్శించారు ఇప్పటికైనా ఎన్నికల సంఘం, అధికార ప్రతినిధి యొక్క టిఆర్ఎస్ అక్రమ ఆస్తుల విలువలను నాయకుల యొక్క అక్రమాలను, అవినీతి అధికారుల యొక్క చర్యలను దర్యాప్తుకు ఆదేశించి వెలికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఉపదేశించారు ఇలా టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ఎజెండాను వదిలిపెట్టి జెండాను మాత్రమే మోసుకుంటూ నిజాం అక్రమ సంతానం, అబద్ధాలని బోధిస్తూ రాష్ట్ర ఖజానాకు గండి కొడుతూ కాసులు దండుకుని నిరుద్యోగ సమస్యను పెంచుతూ ప్రజల్లో భవిష్యత్ ఆశలు లేకుండా నిర్వీర్యం చేస్తోందని వాస్తవాలను తెలిపారు వ్యవసాయం లో ఉన్న రైతుల యొక్క బాధలను అదునుగా చేసుకొని గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా సబ్సిడీ పరికరాలు అందించకుండా తప్పుడు సమాచారాలు ప్రకటిస్తూ క్షేత్రస్థాయిలో అమలు కాని విధంగా రైతులను కార్యాలయాల చుట్టూ తిరిగే విధంగా బాదిస్తుంది కొత్త రెవెన్యూ చట్టం అంటూ కొత్త పోకడలు పోతూ రైతు యొక్క రికార్డులను సరి చేయకుండా ప్రతినిత్యం హింసించడం బాధాకరమని తెలిపారు ఈ నేపథ్యంలో అధికారమే పరమావధిగా పార్టీలలో ఉన్న నాయకులను చేరికల పేరుతో ధనాశ పేరున అక్రమాస్తుల పేరుతో చేర్చుకొని ప్రతిపక్షం లేకుండా ఎంతకాలం నిలువదని తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ యొక్క అవినీతి ఎప్పటకప్పుడు గమనిస్తూ ఉన్నారని. దుబ్బాక ఎన్నికల్లో టీఆర్ఎస్ నీచ రాజకీయాలు అధికార ప్రభత్వం యొక్క దిగజారుడు తనన్ని చుపిందన్నరు. కావున బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ భయపడేది లేదు. సహించడి లేదు. కావున బిజెపి నాయకులు స్థానికంగా ఉన్న టిఆర్ఎస్ అవినీతిని అరికట్టేందుకు సిద్ధం కావాలి అని మహీధర్ గౌడ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల ఉపాధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్,పుట్ట కుమార్,ప్రధాన కార్యదర్శిలు దూడపాక భరత్,ఆసం అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, ప్రధాన కార్యదర్శి శనిగారపు వినోద్, నాయకులు ఛజనాల రాకేష్,నాగరాజ, ఎస్ టి మోర్చ అధ్యక్షుడు బొమ్మన రవి,సిద్దం మల్లేష్,రాచర్ల సురేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రొఫెసర్ నాగేశ్వరరావుకే మద్దతు పలకాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి పి.మల్లేశం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజాపాలన) : పట్టభద్రుల ఎన్నికల్లో ప్రొఫెసర్ నాగేశ్వరరావుకే మద్దతు పలకాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.మల్లేశం విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో వామ పక్షాల ఆధ్వర్యంలో విస్తృత సమావేశం ఈ నెల మాసాంతమున నిర్వహించుటకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తలు సీపీఎం రాష్ట్ర నాయకులు పి.జంగారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్ సీపీఎం జిల్లా కార్యదర్శి పి మల్లేష్, జిల్లానాయకులు వస్తారని వివరించారు. సీపీఐ న్యూడెమోక్రసి నాయకులు మహేందర్ హాజరవుతారు. కావున పరిగి తాండూరు కొడంగల్ వికారాబాద్ నియోజకవర్గాల వామపక్ష పార్టీల నాయకులు అభ్యుదయ వాదులు గ్రాజీవేట్స్ విద్యార్థులు హాజరై జయప్రదం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, సీపీఎం నాయకులు మైపాల్ సుభాష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

8వ 9వ డివిజన్లో ముంపు బాధితులకు ఆర్థిక సాయం

బాలాపూర్, ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8, 9 వ డివిజన్ లలో భారీ వర్షానికి ముంపుకు గురైన ప్రాంతాలలోని బాధితులకు మంగళవారం నాడు మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆర్థిక సహాయం అంద జేయడం జరిగింది. ఈ సందర్భం లో మాట్లాడుతూ... భారీ వర్షానికి నివాస గృహాలు మునిగిపోయి అవస్థలు పడ్డ ప్రజలకు మన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆర్థిక సహాయం ప్రకటించి వారికి అండగా ఉండాలని ముంపు బాధితులకు 10,000 రూపాయలు ప్రకటించడం జరిగిందని అన్నారు. అందుకు తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు చొరవ తీసుకొని కార్పొరేషన్ పరిధిలో ముంపుకు గురైన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని చెప్పడంతో ఈరోజు గ్రీన్ హోమ్స్, మరియు కమ్మగూడా వాసులకు అందజేయడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మల సునీతా శ్రీకాంత్, గూడెపు ఇంద్రసేన కో ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్ రెడ్డి, బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహా రెడ్డి, నిశాంత్, రాంరెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు 10 వేలు ఆర్థిక సహాయం

మేడిపల్లి, అక్టోబర్ 27 (ప్రజాపాలన) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్లలోని 3వ డివిజన్లో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. భారీ వర్షాలు మరియు వరదలతో కష్టాలు పడుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రేషన్ కిట్లు మరియు 10వేల నగదును 3వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ డివిజన్లలో పర్యటించి, వరద బాధితులను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీగా కాంపెల్లి సమ్మయ్య

మందమర్రి అక్టోబర్ 27 ప్రజాపాలన: సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీగా నియమిస్తూ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ప్రసాద్ ఆదేశాలు జారీచేసారు. మందమర్రి ఐఎన్టియుసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీగా కాంపెల్లి సమ్మయ్య ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసారు. ఈ సందర్భంగా కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి తనపై ఉంచిన బాద్యతను సక్రమంగా నిర్వహించి రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికలల్లో ఐఎన్ టి యుసి గెలుపుకు కృషి చేస్తానని సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా శ్రమిస్తానని ఆయన అన్నారు. ఈసందర్భంగా తనకు ఈ పదవి రావడానికి సహకరించిన సెంట్రల్ ఉపాద్యక్ష్యుడు ఎస్ ఎన్ రెడ్డి, సిద్దం శెట్టి రాజమౌళి, జెనరల్ సెక్రటరీ పి ధర్మపురి , శ్రీరాంపూర్ ఉపాద్యక్ష్యులుజె శంకర్, లకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడిగా ఎలుక భగవాన్ యాదవ్

వెల్గటూర్, అక్టోబర్ 27 (ప్రజాపాలన) : యాదవ హక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం అంబారీపేట గ్రామానికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ భగవాన్ యాదవ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎలుక భగవాన్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు బాధ్యతను అప్పగించిన తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. యాదవజాతి అభ్యున్నతికి యాదవ హక్కుల సాధన కోసం నా వంతు కృషి చేస్తానని భగవాన్ యాదవ్ అన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణాలు రక్షించండి

చీమలదరి సర్పంచ్ నాసన్ పల్లి నర్సింహారెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజాపాలన) : రక్తదానం చేసి విలువైన ప్రాణాలను రక్షించండని చీమలదరి సర్పంచ్ మోమిన్పేట్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాసన్ పల్లి నర్సింహారెడ్డి పిలుపు ఇచ్చారు. మంగళవారం జిల్లా పరిధిలోని మోమిన్పేట్ మండలానికి చెందిన చీమలదరి గ్రామ సర్పంచ్ నాసన్ పల్లి నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్య అతథిగా ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరయ్యారు. జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కేక్ కట్ చేసి స్వయంగా నర్సింహారెడ్డికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీ జన్మదినం కలకాలం గుర్తుండే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని హితవు పలికారు. స్పందించిన చీమలదరి సర్పంచ్ నానన్ పల్లి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే వరకు విశ్రమించనని జన్మదినం సందర్భంగా హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లా పరిధిలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు అహర్నిశలు కృషి చేస్తాను అన్నారు. మా గ్రామంలో ఆపన్న హస్తం కొరకు వేచి ఉండకుండా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. నా జన్మదినాన్ని పురస్కరించుకొని సుమారు వంద మంది వృద్ధులకు బట్టలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ప్రమాదవ శాత్తు తీవ్ర గాయాలపాలైన వారికి, రక్తం ఆవశ్యకత ఉన్నవారికి రక్త నిధుల కొరత ఉండరాదనే ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా వంద మంది నా శ్రేయోభిలాషులు రక్తదానం చేయడం అభినమదనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వసంత వెంకట్, మోమిన్పేట్ పిఏసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, ఎంపిటిసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసి, చీమలదరి గ్రామస్థులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు

బాలాపూర్, ప్రజాపాలన : విజయదశమి సందర్భంగా అభిమాన నాయకురాలు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బుట్ట ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలిపారు, మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ... కెసిఆర్ సాయం చేస్తున్న పదివేల రూపాయలు అన్ని కాలనీలో పూర్తిగా అయినవని తెలుసుకొని వారి అందరికి ఆదర్శంగా మీరు ఉండాలని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వరి సాంబశివ యువనాయకుడు శ్రీనివాస్ యాదవ్ , ఠాకూర్ సంజయ్ సింగ్ , జక్కుల శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు బెక్కం రాజారావు మాదిగ

మందమర్రి అక్టోబర్ 27 ప్రజాపాలన: దళితులపై ఎక్కడ చూసినా ఇటీవల దాడులు పెరిగిపోతున్నాయని అదికారులు, ప్రభుత్వం నిందుతులపై చర్యలు తీసుకోకపోవడమే దీనిని మరింత ప్రోత్సహించినట్లు కనపడుతుందని ఇదే పరిస్థితి కోనసాగితే దళతులు ఉద్యమం బాట పట్టక తప్పదని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కోర్ కమిటి సభ్యుడు బెక్కం రాజారావు మాదిగ అన్నారు. ఇటీవల24వతేదిన సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట రామాజీపేటలో కొందరు అగ్రకులాల వారు రాత్రిపూట దళిత మహిళలపై దాడులు చేసి 11మంది మోటారు బైకులను ధ్వంశం చేసారని, 9ఇండ్ల దరవాజులను ధ్వంశం చేసారని తెలిపారు. వెంటనే విచారించి వీరిపై చట్టపరిదిలో వారిపై ఎట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఎన్ని చట్టాలు ఉన్నా అమలు లో లోపమే ఈ సంఘటనకు మూలంగా కనపడుతుందని ఆయన అన్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రసిడెంట్ తుంగపిండి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిలంపెల్లి తిరుపతి, టౌన్ ప్రసిడెంట్ తుండపిండి శంకర్, నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్ తో పాటు కార్పొరేటర్లు శుభాకాంక్షలు

బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కార్పొరేషన్ కార్పొరేటర్లు విజయదశమి నాడు మంత్రి పట్లోళ్ సబితా ఇంద్రారెడ్డి గారిని కలిసిన మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, వారికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... గత వర్షాలకు దెబ్బతిన్న పాత ఇండ్లలోని ప్రజలను అప్రమత్తం చేశారని వచ్చిన నాయకులను అడిగి తెలుసుకొని ప్రజల క్షేమమే మనకు కావలసినది అన్నారు. తెలంగాణ ప్రజలందరికీ అదే విధంగా టిఆర్ఎస్ నేతలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతం నరసింహారెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు రాళ్లగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, జెనిగే భారతమ్మ కొమురయ్య, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, బిమిడి స్వప్న జంగారెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, కో ఆప్షన్ మెంబర్ గుర్రం ప్రసన్న వెంకట్ రెడ్డి, ఉద్యమకారుడు నాయకులు కొమురయ్య యాదవ్, శ్రీనివాస్, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ లో బీజేపీ నేతల నిరసన,రాస్తారోకో

మల్లాపూర్, అక్టోబర్ 27 (ప్రజాపాలన) : మల్లాపూర్ మండల కేంద్రంలో బీజేపీ మల్లాపూర్ మండల అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ గౌడ్ ఆధ్యర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పైన జరిగిన దాడికి నిరసనగా జిల్లా అధ్యక్షులు ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలో భరతమాత విగ్రహం ప్రధాన కూడలి వద్ద బి.జె.పి నేతలు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు మాట్లాడుతూ బండి సంజయ్ పైన దాడి చేసినటువంటి సిద్దిపేట జోనల్ సి.పి ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ, సి.పి పోలీస్ వ్యవస్థకి మచ్చ తెచ్చే విధంగా గులాబీ పార్టీకి తొత్తుగా మరి కార్యకర్తలగా పని చేస్తున్నట్టు ఉంది అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముద్దం సత్యన్నారాయణ, ప్రధాన కార్యదర్శులు దేశెట్టి కిరణ్, గున్నాల శ్రీనివాస్, గొడిసెల నర్సయ్య, ఉపాధ్యక్షుడు మోకు రాజేందర్, మల్లేష్ , మహిళ అధ్యక్షురాలు ఎర్ర లక్ష్మీ, నాయకులు గుర్రం రాజగౌడ్, ముత్యాల చంద్రశేఖర్, శంకర్, దేవేందర్, గోల్కొండ ప్రవీణ్ కుమార్, శివ,మనోజ్, అనిల్,నవీన్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

నాన్ సర్జికల్ లైపోసక్షన్‌తో నాజుకైన శరీరాకృతి

అందంగా కనిపించాలని అందరికీ ఉంటుంది. వయసు పెరిగడం మూలంగా వచ్చే లక్షణాలను కప్పిపుచ్చుకోవాలనే ఆరాటమూ ఉంటుంది. కానీ మారిన జీవనవిధానం వల్ల శరీరాకృతి దెబ్బతింటోంది. స్థూలకాయం వచ్చిపడుతోంది. అయితే శరీరాకృతిని కాపాడుకోవడానికి, అందంగా తీర్చిదిద్దుకోవడానికి నాన్ సర్జికల్ లైపోసక్షన్ చక్కగా ఉపయోగపడుతుందని అంటున్నారు డాక్టర్ జి. కిషోర్‌రెడ్డి. అందాలను ఇనుమడింపచేయడానికి అందుబాటులో ఉన్న కాస్మెటిక్ చికిత్సలలో ఇప్పుడు అల్ట్రాసోనిక్ లైపోసక్షన్ తాజాగా వచ్చిన అధునాతన చికిత్స. అల్ట్రాసౌండ్ విధానంలో సర్జరీ లేకుండా కొవ్వును కరిగించడం ఈ చికిత్స ప్రత్యేకత. శరీరాకృతి అందంగా కనపడేందుకు ఇటీవలి వరకు సర్జరీ ఒక్కటే మార్గమని భావించేవారు. అయితే సర్జరీ అవసరం లేకుండా శరీరంలోని కొవ్వును కరిగించడం అల్ట్రాసౌండ్ లైపోసక్షన్‌తో ఇప్పుడు చాలా సులభం. శరీరంలో చేరిన అదనపు బరువును తొలగించడం, కొవ్వు కారణంగా ముడతలు పడిన చర్మాన్ని సరిచేయడం ఇక ఎంత మాత్రం కష్టం కాదు. శరీరంలోని ఒక నిర్దిష్టమైన భాగంలో కొవ్వును కరిగించడం ఈ విధానం ప్రత్యేకత. ఏ భాగంలో కొవ్వును కరిగించాలో ఆ భాగంలో మాత్రమే అల్ట్రాసౌండ్ తరంగాలను పంపించి కొవ్వును కరిగిస్తారు. శరీరంపై ఎటువంటి గాటు లేకుండా, నొప్పి అనేది లేకుండా ఈ చికిత్స జరుగుతుంది. ఈ చికిత్స వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. ఈ చికిత్సతో ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

చికిత్సా విధానం

శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కణాలను కరిగించి, శరీరాకృతిని అందంగా తీర్చిదిద్దడానికి అల్ట్రాసౌండ్ తరంగాలను శరీరంలోకి పంపిస్తాము. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకునే నడుము, పిరుదులు, తొడలు, పొట్ట తదితర ప్రాంతాలలోనుంచి కొవ్వును కరిగించడం జరుగుతుంది. అల్ట్రాసౌండ్ ద్వారా శరీరంలోని కొవ్వు శాశ్వతంగా తొలగిపోతుంది. ఒకసారి తొలగించిన కొవ్వు కణాలు మళ్లీ ఏర్పడే అవకాశం లేదు. రక్త నాళాలు, నరాలకు సంబంధించిన కణజాలానికి ఎటువంటి హాని జరగకుండా అల్ట్రాసౌండ్ తరంగాల ద్వారా చర్మంలోపల ఉండే కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడం జరుగుతుంది. ఒకసారి తొలగించిన కొవ్వు కణాలు మళ్లీ జీవం పోసుకోలేవు. దీని వల్ల ఇవి శాశ్వతంగా తొలగిపోయినట్లే.

కరిగిన కొవ్వు ఏమవుతుంది?

అల్ట్రాసోనిక్ లైపోసక్షన్‌తో కరిగిన కొవ్వు లింఫాటిక్ సిస్టమ్ ద్వారా కాలేయంలో మెటబాలిజం జరిగి గ్లూకోజ్‌గా తయారవుతుంది. ఇలా తయారైన గ్లూకోజ్ నుంచి మనశరీరం మన రోజువారి పనులకు , వ్యాయామం కొరకు అవసరమైన శక్తిని వినియోగించుకోవడం జరుగుతుంది. ఒకవేళ మనం సరైన వ్యాయామం చేయకపోతే గ్లూకోజ్ కొవ్వులా మారి వివిధ శరీర భాగాల్లో పేరుకుపోవడం జరుగుతుంది.

చికిత్సా కాలం ఎంత?

చికిత్సాకాలం 6 నుంచి 18 సెషన్లు ఉంటుంది. వారానికి రెండు సెషన్ల చొప్పున మూడు నుంచి 18 వారాలలో చికిత్స పూర్తవుతుంది. అయితే శరీరాకృతిని అందంగా మలచుకోవడం అన్నది రోగి చేతుల్లో కూడా ఉంటుంది. శరీరంలో నుంచి కొవ్వు తొలగిపోయిన తర్వాత రోగి బరువు తగ్గిపోతాడు. ఆహారపు అలవాట్లను మార్చుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామాలను చేయడం వంటి క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకుంటే శరీరం అందంగా మారడం చాలా సులభం.

ప్రయోజనాలుజి

నాన్ సర్జికల్ లైపోసక్షన్ శరీరంపై ఎటువంటి గాట్లు లేకుండా, సర్జరీ లేకుండా, నొప్పి లేకుండా కొవ్వును కరిగించే చికిత్సా విధానం. నొప్పి ఉండదు. అనస్థీషియా అవసరం లేదు. మామూలుగా సర్జరీతో కూడిన లైపోసక్షన్ చేసుకున్న వారు సాధారణ స్థితికి రావడానికి వారం, పదిరోజులు పడుతుంది. కాని, నాన్ సర్జికల్ విధానంలో ఎటువంటి విశ్రాంతి అవసరం లేదు. వెంటనే తమ విధులకు హాజరుకావచ్చు. ఇన్‌ఫెక్షన్‌లు వచ్చే ఆస్కారమే లేదు. శరీరంపైన దద్దుర్లు, చర్మం కందిపోవడం వంటివేవీ ఉండవు. చికిత్స కోసం ప్రతి సెషన్ 60 నుంచి 180 నిమిషాలపాటు ఉంటుంది. ఫలితాలు మొదటి సెషన్‌లోనే కనిపించినప్పటికీ 4 సెషన్లు పూర్తయ్యేసరికి చెప్పుకోదగ్గ శారీరక మార్పులు స్పష్టంగా కనపడతాయి. శరీరంలో ప్రతి భాగానికి కనీసం 6 నుంచి 18 సెషన్లు అవసరమవుతాయి. ఒకసారి కొవ్వు కణాలను తొలగించిన తర్వాత అవి మళ్లీ ఆ ప్రాంతంలో వచ్చే అవకాశాలు ఉండవు. చికిత్స చేసుకున్న తరువాత ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు.

నిద్రలేమి.. జన్యులోపం!

సరిగా నిద్రపట్టడం లేదనే ఫిర్యాదులు తరచూ వింటుంటాం. కొందరు నిద్ర వేళలు వేసుకోవాల్సిన పరిస్థితి. మానసిక, శారీరక సమస్యల వల్ల ఈ రుగ్మత వచ్చే అవకాశం ఉంటుందని తెలుసు. అవి మాత్రమే కాదు.. జన్యులోపం వల్ల కూడా నిద్రలేమి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉంటుందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు తెలిపారు. నిద్రలేమికి, మానసిక రుగ్మతలకు, మధుమేహానికి గల లింకును కూడా గుర్తించినట్లు వెల్లడించారు.

యవ్వనపుష్టికి నేలగుమ్మడి

నేల గుమ్మడి చూర్ణాన్ని, దాని రసంలో 7 రోజుల పాటు ఉంచి, ఆ తర్వాత ఎండించాలి. ఈ చూర్ణాన్ని రోజూ రెండు స్పూన్ల చొప్పున, నెయ్యితో గానీ, తేనెతో గానీ సేవిస్తే, లైంగిక శక్తి వృద్ధి చెందుతుంది.

చూర్ణాన్ని రెండు స్పూన్ల మోతాదులో చక్కెర కలిపిన అరకప్పు పాలతో తీసుకుంటే, పసిపిల్ల తల్లులకు పాల ఉత్పత్తి పెరుగుతుంది.

పచ్చి దుంప రసంలో చక్కెర కలిపి తాగితే అల్సర్ బాధలు తగ్గుతాయి.

దుంప ముక్కలను నీటిలో ఉడికించి, స్నానం చేస్తూ ఉంటే, ఒంటి నొప్పులు తగ్గుతాయి.

పటిక పంచదార కలిపిన పాలలో 10 గ్రాముల మోతాదులో నేల గుమ్మడి చూర్ణాన్ని కలిపి సేవిస్తూ ఉంటే, శీఘ్రస్కలన సమస్య పోతుంది. మూత్రంలో మంట రావడం కూడా తగ్గిపోతుంది. శరీరానికి చలువ చేస్తుంది. క్రమం తప్పకుండా వాడుతుంటే, శుష్కించిన దేహం, బలంగా తయారవుతుంది. దేహ పుష్టి, వీర్యవృద్ధితో పాటు రక్తశుద్ధి కూడా కలుగుతుంది. అంతిమంగా ఇది ఆయువృద్ధికి బాట వేస్తుంది.

200 మి.లీ. ఆవు పాలలో 800 మి.లీ. నీటిలో 50 గ్రాముల నేలగుమ్మడి చూర్ణం కలపాలి. ఆ తరవాత పాలు మాత్రమే మిగిలేదాకా మరిగించాలి. అందులో తగినంత పటిక పంచదార కలిపి రోజూ తాగుతూ ఉంటే, స్త్రీల రుతుచక్రం క్రమబద్ధమవుతుంది. ఈ సేవనం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గడంతో శరీర సౌందర్యం కూడా ఇనుమడిస్తుంది.

సన్నగా నాజూగ్గా....

అందమైన రూపం ఉండాలని కోరుకోని వారు ఎవ రుంటారు. సన్నగా నాజూగ్గా ఉండాలనే తాపత్రయం ప్రస్తుతం లింగ, వయో బేధాలకు అతీతంగా సమాజంలో పెరిగి పోతోంది. ఫిట్‌నెస్ సెంటర్లకు వెళ్లే వారి కన్నా ఇంటిలోనే వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేసుకుని రోజు వారీ కసరత్తులు చేసేవారు నగరంలో దర్శన మిస్తున్నారు. నగ ర వ్యాప్తంగా ఉన్న నడక దారులు కిక్కిరిసిపోతున్నాయి. నడక వలన ప్రయోజనాలపై లండన్ లోని ఫిట్‌నెస్ రీసెర్చి సెంటర్ చేసిన తాజా పరిశోదనలు ఆసక్తికరమైన ఫలి తాలు వెల్లడించింది. బరువు తగ్గడంలో నడకను మించిన వ్యాయామం లేదని తేల్చింది. నగరంలో వ్యాయామ సాధనాల అమ్మకాల జోరు అదే విషయాన్ని స్పష్టం చేస్తోందనేది మార్కెట్ నిపుణుల మాట. కాళ్లకు పనిచెప్పే పరికరాలకే డిమాండ్ ఉంటోంది. వ్యాయామా లు వాటి ఫలితాల పై నిపుణుల సూచనలు, సలహా లతో 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న కథనం మీకోసం..

రూ. కోట్ల సంపద ఉన్నా చూడ చక్కని శరీరా కృతి లేనిదే ఎవరూ మన వంక చూడరు. ఉద యం, సాయంత్రం వేళల్లో వ్యాయామశాలలు, ఆట స్థలాల్లో దర్శనమిస్తున్నారు. మారుతున్న కాలమాన పరిస్థితుల్లో ఇళ్లలోనే అత్యాధునిక వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ట్రెడ్‌మిల్, స్టాండింగ్ సైకిల్ వంటి వ్యాయామ సాధనాలు నివాసాల్లోనే కొలువు దీరుతున్నాయి. నగరం, జిల్లా లో ఏటా రూ. 10 కోట్లు విలువ చేసే వ్యాయామ సాధనాలు అమ్ముడవ తున్నాయని మార్కెట్ నిపు ణులు పేర్కొంటున్నారు. వయస్సుతో పనిలేకుండా గుండె జబ్బులు, రక్తపోటు, మధు మేహం వంటి జీవనశైలి వ్యాధులు విజ ృంభిస్తున్న తరుణంలో వ్యాయామాలపై కొంత సమయం వెచ్చిస్తున్నారు. కాళ్లకే ఎక్కువ శ్రమ కల్గించడం ద్వారా సన్న బడ వచ్చనే భావన బలీయంగా సమాజంలో నాటుకు పోవడంతో ఈ తరహా వ్యాయామ సాధనాలకు ప్రా చుర్యం వచ్చిందని నిపు ణుల అంచనా. ఈ క్రమం లో అసలు కాళ్లకు కలిగే శ్రమతో మిగతా శరీర బ రువు తగ్గుతుందా అంటే ముమ్మాటికీ అదే నిజ మంటున్నారు ఫిట్‌నెస్ నిపుణులు.

నడక ఎలా అంటే..

రోజూ నడక సాధన చేసే వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి రోజూ సూర్యోద యానికి ముందే నడక ప్రారంభించి కనీసం 45 నిమిషాలు కొనసాగిం చాలి. రోజురోజుకు నడకలో వేగం పెరిగేలా చూసుకుంటే బరువు త్వరగా తగ్గుతుందని పేర్కొంటున్నారు. శరీరం ఉండాల్సిన బరువు కంటే ఇరవై కిలోలు ఎక్కువగా ఉన్న వారు నడక ద్వారా బరువు తగ్గే ప్రయత్నం చేయ డం వలన కీళ్ల సంబంధిత సమస్య లను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరి స్తున్నారు. కీళ్లపై భారం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నా రు. ముందు నుంచి బరువు పెరగ కుండా అవగాహనతో కూడిన వ్యా యామం చేయడం ఉత్తమమని వైద్యు లు అంటున్నారు.

ఆడుతున్నా ఎందుకు తగ్గరంటే...

వ్యాయామ సాధనలో భాగంగా కొంత మంది ఇండోర్ గేమ్స్ ఆడుతూ ఉంటారు. శరీర బరువు మాత్రం అదుపులోకి రాదని వారు ఆందోళన చెందుతారు ఈ అంశాన్ని పరిగణనలోకి తీసు కుని కొంత మంది చేసిన పరిశోధనలో పలు వాస్తవాలు వెలుగు చూశాయి. రోజూ ఆట కు వెళుతున్నా తగిన కదలికలు లేకుం డా ఆట కొనసాగించడం ఒక కారణంగా తేలింది. ఇం డోర్‌లో ఎలాంటి వ్యాయామం చేయ క పోయినా చెమటలు పట్ట డం సహజం. దీంతో ఆట తర్వాత ఆపే యడం బరువు తగ్గకపోవడానికి కారణమై కూర్చుంది.

కాళ్లు కదిలితేనే..

శరీరంలో అతిపెద్ద కండరాలు ఎముక, తొడ భాగంలోనే ఉన్నాయి. కాళ్లకు పనిచెబితే అధి క కొవ్వు కరుగుతుందని ఆరోగ్య నిపుణులు ఉదయపు సమయంలో నడవాలని సూచిస్తున్నారు. ఇతర వ్యాయామాలు ఎలా ఉన్నా నడక, జాగింగ్, సైక్లింగ్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, బాల్ గేమ్స్ అంశాల్లో వ్యాయామ సాధన చేసే వారిలో శరీర బరువు త్వరగా నియంత్రణలోకి వస్తోందని తాజా అధ్యయనాలు నిరూపించాయి.

ఆహారంపై అదుపు తప్పనిసరి

వ్యాయామం చేసేవారు ఉత్సా హంగా ఉంటారని పరిశోధనలు తేల్చడంతో పాటు సాధారణంగా అనుభవంలోకి వచ్చే వాస్తవం. మెదడులో ఉండే పిట్యూటరీ గ్రంధి విడుదల చేసే ఎండార్ఫిన్ అనే హార్మోన్ వ్యాయామం చేసే సమ యంలో ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. అవసరానికి మించి ఆహారం తీసుకుంటారు. వ్యాయామం చేస్తున్నాం బరువు తగ్గడం లేదనే వారు తీసుకునే ఆహారంపై అదుపు సాధించాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఒబెసిటీకి గుడ్‌బై

: పిల్లాడు బొద్దుగా ఉన్నాడని ముద్దు చేస్తుంటారు. కానీ పెరిగి పెద్దయ్యాక ఆ స్థూలకాయమే అనేక అనర్థాలకు దారితీస్తుంది. స్థూలకాయం మూలంగానే రకరకాల వ్యాధులు వచ్చిపడుతున్నాయి. అయితే ఆయుర్వేద చికిత్సలతో అధిక బరువును తగ్గించుకుని ఆరోగ్యవంత మైన జీవనం గడపవచ్చని అంటున్నారు డాక్టర్ మనోహర్.

ఈ మధ్యకాలంలో స్థూలకాయం ఒక ప్రధాన సమస్యగా మారింది. చిన్న పిల్లల్లో సైతం ఈ సమస్య కనిపిస్తోంది. ప్రతీ పదిమందిలో ముగ్గురు స్థూలకాయంతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ఆయుర్వేదంలో స్థౌల్యం అంటారు. స్థూలకాయం ఒక వ్యాధి కాకున్నా అనేక వ్యాధులకు కారణమవుతుంది.

కారణాలు

ఆహారం అధికంగా తీసుకోవడం
జంక్ ఫుడ్ తినడం
శారీరక శ్రమ లేకపోవడం
మానసిక ఒత్తిడి ఉండటం
స్త్రీలలో హార్మోన్ సమతుల్యత దెబ్బతినడం
హైపోథైరాయిడిజం
కొన్ని రకాల మందులు ఎక్కువగా తీసుకోవడం
వంశపారంపర్యంగా స్థూలకాయం రావడానికి కూడా అవకాశం ఉంటుంది.

కాంప్లికేషన్స్

స్థూలకాయాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరగడంతో పాటు గుండె సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది.

డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువే.

స్థూలకాయం వల్ల ఆర్థరైటిస్, శ్వాస సంబంధ సమస్యలు రావచ్చు.

నిర్ధారణజి

ఒక వ్యక్తి స్థూలకాయంతో బాధపడుతున్నాడని నిర్ధారించడానికి బాడీమాసఇండెక్స్(బీఎమ్ఐ)ఉపయోగపడుతుంది.

బీఎమ్ఐ= బరువు కేజీలలో / ఎత్తు మీటర్లలో

బీఎమ్ఐ సూచి – పురుషుల్లో 17 నుంచి 27

స్త్రీలలో 17 నుంచి 25 ఉంటే సాధారణం అని చెప్పుకోవచ్చు.

బీఎమ్ఐ 27 నుంచి 32 ఉంటే అధిక బరువు ఉన్నట్లుగా భావించాలి.

32 కన్నా ఎక్కువ ఉంటే స్థూలకాయులుగా నిర్ధారించుకోవాలి.

చికిత్సజి

స్థూలకాయం సమస్యను ఆయుర్వేదంలో మేదోరోగంగా పరిగణించడం జరిగింది. దీనికి శోదన, శమన అని రెండు రకాల చికిత్సలు అద్భుతంగా ఉపయోగపడతాయి. శోధన చికత్సలో కషాయవస్తి ప్రధాన చికిత్స అని చెప్పవచ్చు. దీనితో పాటు ఉద్వర్తనం, స్వేదనం లాంటి చికిత్సలు ఉపయోగకరంగా ఉంటాయి. శమన చికిత్సలో నాలుగవ ధాతువైన మేధోదాతువును కరిగించుటకు కొన్ని ప్రత్యేకమైన ఔషధాలు సూచించడం జరుగుతుంది. అలాగే ప్రతి వ్యక్తి కూడా అవసరమైన మేరకు శారీరక వ్యాయామం చేయడం, జీర్ణశక్తిని అనుసరించి ఆహారం తీసుకోవడం వల్ల స్థూలకాయం రాకుండా కాపాడుకోవచ్చు.

నీళ్లు తాగండి...స్లిమ్‌గా ఉండండి...

లావుగా ఉన్నవాళ్లు శరీర బరువు తగ్గాలని ఉబలాటపడుతుంటారు. అందుకోసం నిత్యం వ్యాయామాలు చేస్తుంటారు. డైట్ పాటిస్తుంటారు. ఇదంతా బాగానే ఉంది. కానీ వీటితో పాటు వీళ్లు నీళ్లు కూడా తాగితే మంచిది.

అదేమిటని ఆశ్చర్యపోతున్నారా? అవును మంచినీళ్లు బాగా తాగితే స్లిమ్‌గా తయారవుతారట. శరీరం బరువు తగ్గుతుందిట. ఆ విశేషాలేమిటో తెలుసుకుందామా...

రోజులో మనం ఎన్ని నీళ్లు తాగుతున్నామన్న దానిపై మన ఆరోగ్యం ఆధారపడి ఉంది. నీళ్లు ఎక్కువగా తాగితే మన శరీరం బాగా పనిచేస్తుంది. జీవక్రియ బాగా జరుగుతుంది. అలాకాకుండా తక్కువ నీళ్లు తాగితే శరీరంలో రసాయన క్రియలు కూడా సరిగా జరగవు. ఇదంతా ఒక ఎత్తయితే, ఎక్కువ నీళ్లు తాగడం వల్ల శరీర బరువు కూడా తగ్గుతుంది. బాగా ఆకలివేసినపుడు కాలరీలు బాగా ఉన్న ఫుడ్‌ని ఎక్కువగా తినేస్తాం. ఇలాంటి సమయాల్లో ముందుగా ఒక గ్లాసుడు మంచినీళ్లు తాగామనుకోండి ఎక్కువ ఆహారం కడుపులోకి పోదు. అందుకే ఏదైనా తినే ముందు నీళ్లు బాగా తాగితే తిండి ఎక్కువ తినం. అందుకే నీళ్లు తాగడం ద్వారా తినే ఆహారాన్ని తగ్గించుకోవచ్చు. దీంతో శరీరంలోకి ఎక్స్‌ట్రా కాలరీలు శరీరం లోపలికి వెళ్లవు. అలాగే అన్నం తినే ముందు కూడా గ్లాసుడు మంచినీళ్లు తాగితే తక్కువ ఆహారం మాత్రమే తింటాం. శరీరం లావు కాదు. నీళ్లు ఎక్కువ తాగుతూ.... రోజులో నాలుగుసార్లు కొద్ది కొద్దిగా ఫుడ్ తినడం వల్ల శరీర బరువు పెరగకుండా అదుపులో ఉంటుంది. శాస్త్రవేత్తలు చేసిన ఒక స్టడీలో ఆహారం తినడానికి ముందు మంచినీళ్లు తాగిన వాళ్లు తాము తినే ఆహారంలో 75 క్యాలరీలను తగ్గించుకోగలిగారట. ఈ లెక్కన సంవత్సరానికి 27,375 కాలరీలు తక్కువ తినడం వల్ల నాలుగు కిలోల వరకూ శరీర బరువు తగ్గారు. అంటే ఎలాంటి శారీరక కష్టం లేకుండా కేవలం నీళ్లు తాగడం ద్వారా తమ శరీర బరువును వీళ్లు తగ్గించుకున్నారు. తిన్న ఆహారం సరిగా అరగకపోయినా కూడా బరువు పెరుగుతారు. మంచినీళ్లు బాగా తాగితే తిండి బాగా జీర్ణమవుతుంది. నీరు ఎక్కువ తాగడం వల్ల కిడ్నీలు కూడా బాగా పనిచేస్తాయి. జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడవు. మలబద్ధకంలాంటి సమస్యలు తలెత్తవు.

లావు తగ్గడానికి నీళ్లు కీలకంగా వ్యవహరిస్తాయని పలు అధ్యయనాల్లో కూడా తేలింది. ఒక స్టడీలో అధికబరువుతో బాధపడుతున్నవాళ్లు, మధ్యవయసులో ఉండి లావుతో బాధపడుతున్న మొత్తం 48 మందిని శాస్త్రవేత్తలు పరిశీలించారు. వీరందరికీ తక్కువ కాలరీలున్న ఆహారాన్ని పెట్టారు. కొందరి చేత మటుకు అన్నం తినేముందు 500ఎంఎల్ నీళ్లు తాగించారు. మూడు నెలల తర్వాత వీరందరినీ పరిశీలిస్తే అన్నం తినేముందు నీళ్లు తాగని వారికంటే నీళ్లు తాగిన వాళ్లు రెండు కిలోల బరువు తగ్గారని వెల్లడైంది. ఇంకొక స్టడీలో వయసుతోపాటు బరువు పెరిగిన వారిపై నాలుగేళ్లు అధ్యయనం చేశారు. దీంట్లో నీరు ఎక్కువగా తాగేవారు, కూల్‌డ్రింకులకు బదులు నీళ్లను మాత్రమే తాగిన వారు తక్కువ బరువుతో ఉన్నట్టు వెల్లడైంది. ఇంతకూ చెప్పేదేమిటంటే బరువు తగ్గడానికి డైట్ పాటిస్తున్న వాళ్లు ఫ్లూయిడ్స్ విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. నీళ్లను బాగా తాగాలి. సుగర్, యాడిటివ్స్ లేని ఫ్రూట్ జ్యూసులను తీసుకోవాలి. ఫ్రూట్ జ్యూసుల్లో పోషకవిలువలు ఉన్నట్టే వెజిటబుల్ జ్యూసుల్లో కూడా ఉంటాయి కాబట్టి వెజిటబుల్ జ్యూసును కూడా నిత్యం తీసుకోవాలి. వీటిల్లో కాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. మీగడలేని పాలు లేదా తక్కువ ఫ్యాట్ ఉన్న పాలను తీసుకోవాలి. వీటిల్లో కాలరీలు తక్కువ ఉండి కాల్షియం ఎక్కువగా ఉంటుంది. బ్లాక్ కాఫీ, గ్రీన్ టీ రెండూ కూడా మంచివే. వీటిల్లో యాంటాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కాలరీలు ఉండవు. కార్బొనేటెడ్ డ్రింక్స్‌కు కూడా ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఎందుకంటే వీటిల్లో కాలరీలు అధికంగా ఉంటాయి, పోషకవిలువలు మాత్రం ఉండవు. అలాగే ఎనర్జీ డ్రింకులకు కూడా దూరంగా ఉండాలి. వీటిల్లో కూడా కాలరీలు అధికంగా ఉంటాయి. ఆల్కహాల్ కూడా శరీరానికి మంచిది కాదు. ఇందులో కూడా కాలరీలు ఎక్కువగా ఉంటాయి. అందుకే శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు

నిలబడితే లావు తగ్గుతారట!

కొద్దిసేపు నిలబడితే అబ్బ.. కాళ్లు లాగుతున్నాయంటూ కుర్చీలో కూర్చుంటాం. కానీ నిలబడ్డం కూడా శరీరానికి మంచిదట. రోజూ కొద్దిసేపు నిలబడితే బరువు తగ్గుతామట. ఆశ్చర్యంగా ఉందా? ఇటీవల శాస్త్రవేత్తలు చేసిన ఒక పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. రోజులో కనీసం పావు భాగం సేపు నిలబడితే బరువు తగ్గుతారని సదరు పరిశోధకులు చెబుతున్నారు. కూపర్ ఇన్‌స్టిట్యూట్, ది యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, యూనివర్సిటీ ఆఫ్ జార్జియా సైంటిస్టులతో కలిసి అమెరికన్ కేన్సర్ సొసైటీ శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేశారు. ఎక్కువ సేపు నిలబడితే ఎక్కువ ఆరోగ్య ఫలితాలు వస్తాయా లేదా అనే విషయం ఇంకా తేలాల్సి ఉంది. తమ స్టడీలో శాస్త్రవేత్తలు స్త్రీ, పురుషులను పరిశీలించారు. పురుషుల విషయానికొస్తే రోజులో పావు భాగంసేపు నిలబడ్డం వల్ల ఊబకాయం బారినపడే అవకాశాలు 32 శాతం తక్కువుగా ఉందని తేలింది. రోజులో సగం సేపు నిల్చునే వారిలో ఊబకాయం రిస్కు 59 శాతం తగ్గింది. అయితే రోజులో మూడొంతులసేపు నిలుచున్న వారిలో ఊబకాయం రిస్కు తగ్గిన దాఖలాలు లేవు. ఆడవాళ్ల విషయానికి వస్తే రోజులో పావు, అర, మూడొంతుల భాగం నిలబడ్డం వల్ల ఊబకాయం రిస్కు పొట్ట భాగంలో 35, 47, 57 మేర తగ్గింది. అయితే పురుషుల్లోగాని, స్త్రీలలో గాని నిలబడడానికి, మెటబాలిక్ సిండ్రోమ్‌కు ఎలాంటి సంబంధం లేదని స్టడీలో తేలింది. వ్యాయామాలు చేసే పురుషుల్లో పావు లేదా అర రోజు నిలుచోవడం వల్ల పొట్ట భాగంలో లావు 57 శాతం తగ్గింది. వ్యాయామాలు నియమంగా చేస్తూ రోజులో ముప్పావు భాగం నిలబడిన మగవారిలో పొట్ట భాగంలోని లావు 64 శాతం తగ్గింది. అయితే తక్కువ సేపు నిలుచోవడం వల్ల లావు పెరుగుతామా లేదా అనేది ఇంకా తేలాల్సి ఉంది. కానీ, గతంలో చేసిన కొన్ని పరిశోధనల్లో ఎక్కువసేపు నిలబడ్డం వల్ల వెరికోస్ వెయన్స్ రిస్కు బారిన పడతామని వెల్లడైంది. అందుకే ఎక్కువ సేపు నిలబడ్డం వల్ల ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేమైనా ఉన్నాయా లేదో తేలడానికి ఇంకా విస్తృతస్థాయిలో పరిశోధనలు జరగాల్సి ఉందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు.

సినిమాసోర్టి

'కలర్ ఫోటో' దర్శకుడికి బంపర్ ఆఫర్..!

'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' వంటి సూపర్ హిట్ చిత్రానికి దర్శకత్వ విభాగంలో పనిచేసిన సందీప్ రాజ్ 'కలర్ ఫోటో' సినిమాతో దర్శకుడిగా మారిన సంగతి తెలిసిందే. అమృత ప్రొడక్షన్స్ బ్యానర్ పై సాయి రాజేష్ – బెన్నీ ముప్పనేని కలిసి నిర్మించిన ఈ సినిమా ఇటీవలే 'ఆహా' ఓటీటీలో విడుదల అయింది. కమెడియన్ సుహాస్ – తెలుగుమ్మాయి ఛాందినీ చౌదరి హీరోహీరోయిన్స్ గా నటించిన 'కలర్ ఫోటో' సినిమాకి ఓటీటీ ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. టాలీవుడ్ సినీ ప్రముఖులు మరియు విమర్శకులు సైతం ఈ చిత్రాన్ని మెచ్చుకుంటూ ట్వీట్స్ పెడుతున్నారు. ముఖ్యంగా యంగ్ డైరెక్టర్ సందీప్ రాజ్ ని అభినందిస్తున్నారు. 'కలర్ ఫోటో' ని ప్యూర్ లవ్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ గా తీసి సక్సెస్ అయ్యాడని.. 20 ఏళ్ళ క్రితం నేపథ్యాన్ని ఎంచుకుని ప్రేక్షకులను మెప్పించాడని.. నటీనటుల నుంచి కావాల్సినంత మేర నటనను రాబడ్డాడని అందరూ దర్శకుడిని మెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రాజ్ కి బంపర్ ఆఫర్ తగిలిందని ఫిలిం సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది. సందీప్ రాజ్ నెక్ట్స్ సినిమా గీతాఆర్ట్స్ 2 పిక్చర్స్ బ్యానర్ లో ఉండబోతోందట. ఈ చిత్రాన్ని యంగ్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ (శ్రీనివాస్ కుమార్) నిర్మిస్తాడని అంటున్నారు. ఎస్.కె.ఎన్ ఇంతకముందు 'ఈరోజుల్లో' మరియు విజయ్ దేవరకొండతో 'టాక్సీవాలా' చిత్రాలను నిర్మించి సక్సెస్ అందుకున్న సంగతి తెలిసిందే. అలానే గీతాఆర్ట్స్ మరియు యూవీ క్రియేషన్స్ వారితో కలిసి 'మహానుభావుడు' 'ప్రతిరోజూ పండగే' వంటి సినిమాలకు కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ఇప్పుడు 'కలర్ ఫోటో' దర్శకుడు సందీప్ రాజ్ తో ఓ సినిమా చేయడానికి సన్నాహకాలు చేస్తున్నారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటణ త్వరలోనే రాబోతుందని ఇండస్ట్రీ వర్గాల సమాచారం.

పక్కా కమర్షియల్ మాస్ ఎంటర్ టైనర్‌గా మెగా 'లూసీఫర్'

మలయాళ సూపర్ హిట్ మూవీ లూసీఫర్‌లో కమర్షియల్ ఎలిమెంట్స్ అయిన కామెడీ.. సాంగ్స్.. రొమాన్స్ ఇలా ఏమీ ఉండవు. కాని అక్కడ సినిమా సూపర్ హిట్ అయ్యింది. కాని తెలుగులో ఉన్నది ఉన్నట్లుగా రీమేక్ చేస్తే ఖచ్చితంగా ప్రేక్షకులు పక్కకు పెడతారు. సినిమాలో తెలుగు ప్రేక్షకులు ఖచ్చితంగా కమర్షియల్ ఎలిమెంట్స్ కోరుకుంటారు. తెలుగు ప్రేక్షకులకు సినిమా నచ్చాలంటే ఖచ్చితంగా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండాలి. అలా కమర్షియల్ ఎలిమెంట్స్ లేకుండా వచ్చిన సినిమాల పరిస్థితి ఏమైంది అనేది మనకు తెలిసిందే. అందుకే లూసీఫర్ సినిమా ను పూర్తిగా కమర్షియల్ ఎంటర్ టైనర్ గా మార్చి చిరంజీవితో తీయాలని వినాయక్ భావిస్తున్నాడట. చిరంజీవి లూసీఫర్ సినిమా రీమేక్ బాధ్యతలను సుజీత్ కు అప్పగించగా ఆయన కమర్షియల్ గా స్క్రిప్ట్ ను మార్చడంలో విఫలం అయ్యాడు. అందుకే వినాయక్ కు ఆ బాధ్యతలు అప్పగించగా తన రచయితల టీం మరియు కొందరు దర్శకులతో చర్చలు జరిపి స్క్రిప్ట్ ను రెడీ చేశారట. లూసీఫర్ స్టోరీ మెయిన్ స్ట్రీమ్ మిస్ అవ్వకుండా పాటలు.. ఫైట్లు.. కామెడీ.. రొమాన్స్ ఇలా అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మెగా అభిమానులు చిరంజీవి సినిమాలో డాన్స్ లు పాటలు లేకుంటే అస్సలు ఒప్పుకోరు. కనుక వారి కోరిక మేరకు కామెడీతో పాటు అన్ని రకాల కమర్షియల్ ఎలిమెంట్స్ ను లూసీఫర్ తెలుగు రీమేక్ లో జొప్పించబోతున్నారు. వినాయక్.. చిరు కాంబోకు మంచి సక్సెస్ ట్రాక్ రికార్డ్ ఉంది. కనుక ఖచ్చితంగా ఈ రీమేక్ కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను సినీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆచార్య సినిమా చేస్తున్న చిరంజీవి ఆ తర్వాత మెహర్ రమేష్ దర్శకత్వంలో వేదాళం రీమేక్ చేయబోతున్నాడు. ఆ తర్వాత వివి వినాయక్ సినిమాను చేయబోతున్నాడు.

చెమటలు పట్టించేస్తున్న జిమ్మింగ్ బ్యూటీ

నిరంతరం కఠిన వ్యాయామం చేస్తూ ఆ వీడియోల్ని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసే హార్డ్ వర్కింగ్ కథానాయికల బ్యాచ్‌లో దిశా పటా నీ.. రకుల్ ప్రీత్‌సింగ్.. మలైకా అరోరా.. జాన్వీ వంటి భామలు ఎంత స్పీడ్ గా ఉంటారో తెలిసిందే. శర్మా గాళ్స్ నేహా .. ఐషా కూడా అంతే స్పీడ్ తో దూసుకుపోతున్నా రు. ఇప్పుడు ఈ భామలందరికీ ఓ అమ్మడి నుంచి రఫ్ కాంపిటీషన్ ఎదురు కానుంది. ఇంతకీ ఎవరా అమ్మడు? అంటే.. అందరికీ సుపరిచితురాలైన కృతి సనోన్. ఈ అమ్మడు రేసులోకి వచ్చేసింది. నిరం తరం ఫిట్నెస్ కి సంబంధిం చిన వ్యాయామ వీడియోలో చెమటలు పట్టించేస్తోంది. ఇలాంటి వేడెక్కించే వీడియోల్ని షేర్‌చేసి అభిమానులను విస్మయానికి గురి చేస్తూ.. మేజర్ ఫిట్నెస్‌రేషన్‌తో గుండెలు కొల్లగొడుతోంది. లాక్‌డౌన్‌లో ఇంట్లోనే తీరిగ్గా ఉన్న ఈ బ్యూటీ ఫిజిక్ పరంగా చాలా మార్పులు చేసిందం డోయ్. ఫిట్స్ పిరేషన్ తో చెమటలు కక్కేస్తున్న వ్యాయామ వీడియోని కృతి తాజాగా విడుదల చేయడంతో అది కాస్తా యూత్‌లో వైరల్‌గా మారింది. కృతి సనోన్ ఇంతగా ఎందుకు శ్రమిస్తోంది? అంటే... మిమి చిత్రం కోసం పెరిగిన అదనపు బరువును తగ్గించుకునే పనిలో ఉందిట. ఈ మూవీలో సర్రోగేట్ తల్లి పాత్ర కోసం బాగా బరువు పెరిగింది. అందుకే అంత సీరియస్‌గా చెమటలు పట్టేలా కసరత్తులు చేసి బరువు తగ్గించేస్తోంది. కృతి సనోన్.. రాజ్ కుమార్ రావుతో కలిసి షూటింగ్ కోసం ఛండీఘర్ కి వెళ్లింది. మిమి చిత్రంలో మనోజ్ పహ్వా– సుప్రియ పాథక్– పంకజ్ త్రిపాఠి నటించారు.

పుష్ప అడవుల్లోకి వెళుతున్నాడా?

లాక్‌డౌన్ కారణంగా ఇన్ని రోజులూ విశ్రాంతి తీసుకున్న పుష్ప రాజ్ త్వరలో రంగంలోకి దిగబోతున్నాడు. అడవుల్లో పోరాటాలు చేయబోతున్నాడు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ రూపొందిస్తున్న పుష్ప సినిమాలో అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రష్మిక హీరోయిన్. నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కాబోతోందట. కేరళ, లేదా మారేడుమిల్లి అడవుల్లో ఈ సినిమా షూటింగ్ మొదలుకాబోతోందట. ముందుగా యాక్షన్ సీన్లను తెరకెక్కించబోతున్నారట. ఈ పోరాట సన్నివేశాల కోసం హైదరాబాద్‌లో ప్రస్తుతం రిహార్సల్స్ కూడా చేస్తున్నట్టు తెలుస్తోంది. శేషాచలం అడవుల నేపథ్యంలో పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో బన్నీ లారీ డ్రైవర్ పుష్ప రాజ్‌గా కనిపించబోతున్నాడు.

కాజల్ లవ్‌స్టోరీ.. నిషా కామెంట్!

చందమామ కాజల్ అగర్వాల్ మరి కొద్ది రోజుల్లో పెళ్లి పీటలు ఎక్కబోతోంది. తను ప్రేమించిన గౌతమ్ కిచ్లూను ఈ నెల 30న వివాహం చేసుకోబోతోంది. కరోనా రోజులు కావడంతో చాలా తక్కువ మంది అతిథుల మధ్య ఈ వివాహం జరుగబోతోంది. కాజల్ పెళ్లి ఏర్పాట్ల గురించి ఆమె సోదరి నిషా అగర్వాల్ తాజాగా జాతీయ మీడియాతో మాట్లాడింది. కరోనా కారణంగా వివాహ వేడుకలు తక్కువ మోతాదులోనే ఉంటాయి. అయితే ఈ పెళ్లి ప్రత్యేకంగా నిలిచిపోయేలా ఏర్పాట్లు చేస్తున్నాం. పెళ్లి రోజు చిన్నపాటి సంగీత్ కార్యక్రమం ఉంటుంది. ఆ ఏర్పాట్లన్నీ మా నాన్న చూసుకుంటున్నారు. ఇది మాకు చాలా ప్రత్యేక సమయం. కాజల్ కొత్త జీవితం పట్ల మేమెంతో ఆసక్తిగా ఉన్నాం. కాజల్‌తో వీలైనంత ఎక్కువ సమయం గడుపుతున్నాం. గౌతమ్ చాలా మంచి వ్యక్తి. మా కుటుంబంలోకి అలాంటి వ్యక్తి వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. కాజల్ ప్రేమకథ గురించి ఆమె నోటి ద్వారా వింటేనే బాగుంటుంది. పెళ్లి పనులన్నీ అయిపోయిన తర్వాత ఆమె చెబుతుందని నిషా పేర్కొంది.

ఫేస్బుక్‌లో పరిచయం... పెళ్లికి ఒప్పుకోలేదని నటిపై కత్తితో దాడి !

ప్రముఖ టీవీ నటి మాల్వీ మల్హోత్రాపై ఓ వ్యక్తి కత్తి తో అతి కిరాతకంగా దాడి చేశాడు. ముంబైలో సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు ఆమె పై దాడి చేశారు. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడి ఘటనను గమనించిన స్థానికులు వెంటనే ఆమెను హుటాహుటిన కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు అత్యవసర చికిత్సను అందిస్తున్నారు. ప్రస్తుతం నటి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు చెప్తున్నారు. ఈ ఘటనపై వెర్సోవా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఈ దాడిలో ఒక్కరే పాల్గొని ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ సందర్భంగా పోలీసు ప్రతినిధి మాట్లాడుతూ.. 'సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఉత్తర ముంబైలోని వెర్సోవా ప్రాంతంలోని ఒక కేఫ్ నుంచి ఇంటికి వెళ్తున్న మాల్వీపై నిందితుడు యోగేశ్ కుమార్ కత్తితో దాడి చేశాడు. బాధితురాలు ఇచ్చిన స్టేట్ మెంట్ లో యోగేశ్ కుమార్ తనకు ఏడాదిగా తెలుసని ఇద్దరం స్నేహితులమని తెలిపింది. ఈ క్రమంలో యేగేశ్ మాల్వీని వివాహం చేసుకోవాలని భావించాడు. ఆమె ఒప్పుకోలేదు. అంతేకాక అతడితో మాట్లాడటం మానేసింది అని తెలిపారు. ఇదివరకు ఒకసారి మాత్రమే ఆమె యోగేష్ ను కలిసినట్లు తమ దర్యాప్తులో తేలిందని చెప్పారు. ఈ నేపథ్యంలో సోమవారం కేఫ్ నుంచి ఇంటికి వెళ్తున్న మాల్వీని యోగేశ్ అడ్డగించాడు. ఎందుకు తనతో మాట్లాడటం లేదని ప్రశ్నించాడు. ఆమె తనకు ఇష్టం లేదని చెప్పడంతో కత్తితో పొడిచి పారిపోయాడు. మాల్వీ ఫిర్యాదు మేరకు అతనిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు వెర్సోవా పోలీసులు వెల్లడించారు. ఆమె శరీరంపై నాలుగు కత్తిపోట్లు ఉన్నాయని సరైన సమయంలో ఆస్పత్రిలో చేర్చడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. యోగేష్.. ఫేస్బుక్ ద్వారా మాల్వీకి పరిచయం అయ్యి తనని ఓ నిర్మాతగా చెప్పుకుని మాల్వీతో పరిచయం ఏర్పరచుకున్నాడన్నారు. గతంలో ఒకసారి మాత్రమే ఆమె యోగేష్ ను కలిసినట్లు తమ దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు.

అవసరాల సినిమాకు నాని గ్రీన్ సిగ్నల్?

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం శివ నిర్వాణ దర్శకత్వంలో టక్ జగదీష్ సినిమా చేస్తున్నాడు. అలాగే రాహుల్ సంకృత్యాన్ శ్యామ్ సింగరాయ్ సినిమానూ ప్రారంభించ బోతున్నాడు. శ్యామ్ సింగరాయ్ తర్వాత సెన్సిబుల్ డైరెక్టర్ అవసరాల శ్రీనివాస్‌తో నాని కలిసి పనిచేయబోతున్నాడట. ఊహలు గుసగుసలాడే, జ్యోఅచ్యుతానంద సినిమాలతో దర్శకుడిగా విమర్శకుల ప్రశంసలు అందుకున్న అవసరాల.. నాని కోసం ఓ కథను సిద్ధం చేశాడట. లాక్‌డౌన్ సమయంలో వీరిద్దరి మధ్య కథాచర్చలు కూడా జరిగాయట. కథ నచ్చడంతో నాని ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా వచ్చేఏడాది ద్వితియార్థంలో పట్టాలెక్కబోతున్నట్టు సమాచారం.

క్రేజ్‌ని బట్టి ముద్దుగుమ్మ రెమ్యూనరేషన్..!

ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయకిగా వెలుగొందుతోంది పూజా హెగ్డే. టాలీవుడ్ లో వరుస అవకాశాలతో వరుస విజయాలతో దూసుకుపోతోంది. 'ఒక లైలా కోసం' సినిమాతో తెలుగు తెరకు పరిచమైన ఈ భామ అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ అనిపించుకుంది. 'దువ్వాడ జగన్నాథమ్' చిత్రంతో తనలోని మరో కోణాన్ని బయటపెట్టి తొలి సూపర్ హిట్ అందుకుంది పూజా. ఇదే క్రమంలో బాలీవుడ్ లో 'మెహంజదారో' సినిమాలో అవకాశం దక్కించుకుంది. ఈ సినిమా ఫ్లాప్ అవడంతో బాలీవుడ్ ఫిలిం మేకర్స్ పూజా కు దూరంగా ఉంటూ వచ్చారు. అయితే తెలుగులో మాత్రం స్టార్ హీరోల పక్కన నటించే ఛాన్సులు కొట్టేస్తూ రెమ్యూనరేషన్ పెంచుకుంటూ వచ్చింది. 'అరవింద సమేత వీర రాఘవ' 'మహర్షి' సినిమాతో వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మళ్ళీ పూజా హెగ్డే వైపు చూసింది. 'హౌస్ ఫుల్ 4' తో సక్సెస్ అందుకుని అక్కడ కూడా లక్కీ హీరోయిన్ అనిపించుకుంది. ఇక ఈ ఏడాది 'అల వైకుంఠపురంలో' సినిమాతో మరో హిట్ కొట్టి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది. స్టార్ హీరోల సరసన నటించేందుకు ఏకైక ఛాయిస్ గా మారిపోయిన ఈ బుట్టబొమ్మ డేట్స్ కూడా చాలా కాస్లీ అయ్యాయని తెలుస్తోంది. హిందీలో ఇటీవల రణవీర్ సింగ్ – రోహిత్ శెట్టి ప్రాజెక్ట్ కి సైన్ చేసిన పూజా హెగ్డే.. ఈ చిత్రం కోసం సుమారు 2.5 – 3 కోట్ల వరకు తీసుకుంటుందట. ఇంతకముందు సినిమాకి 2 కోట్ల లోపే తీసుకునే పూజా 'అల..'తో వచ్చిన క్రేజ్ కు తగ్గట్టే డిమాండ్ చేస్తోందట. అయినా సరే అమ్మడి డేట్స్ కోసం స్టార్ హీరోలు సైతం వెయిట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. పూజా హెగ్డే ప్రస్తుతం యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ తో 'రాధే శ్యామ్' అనే పాన్ ఇండియా చిత్రంలో నటిస్తుంది. అలాగే అక్కినేని అఖిల్ సరసన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989